తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice
వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
16-04-2026
గురువారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 77
PUBLISHED FROM HYDERABAD
పేజీలు-8 వెల:రూ.4 /–

## ప్రతి ఒక్కరూ రహదారి నియమాలు పాటించాలి

- ప్రజల ప్రాణాల భద్రతే పోలీసు లక్ష్యం.
- కళ్ళకల్ సభలో.
- ఐజి చంద్రశేఖర్ రెడ్డ

5



**రామాయంపేట, (కళ్ళకల్) ఏప్రిల్ 15 (సిరి న్యూస్)**

రహదారి నియమాలు పాటిస్తూ వాహనదారులు బాధ్యతతో వాహనాలు నడిపితే రహదారి ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చునని,ప్రజల ప్రాణల భద్రతే పోలీస్ శాఖ లక్ష్యంగా పనిచేస్తుందని ఐ.జి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మనోహరాబాద్ మండలంలోని కలకల్ లో జరిగిన అరయ్ ఆలైవ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐ జీ చంద్ర శేఖర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

## మూడు నెలలు.. 82 మరణాలు

హైదరాబాద్‌లో పెరిగుతున్న రోడ్డు ప్రమాదాలు
నగర వ్యాప్తంగా 54 బ్లాక్ స్పాట్ల గుర్తింపు
ఎరైవ్ఎలైవ్‌లో భాగంగా 99 రోజుల కార్యాచరణతో
ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

2




## దక్షిణాదికి ప్రాతినిధ్యం
# తగ్గితే ఉద్యమమే



3

- డీలిమిటేషన్ రాజకీయ సవరణగా మిగలొద్దు
- మహిళా రిజర్వేషన్లకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు
- పునర్విభజనతో ముడిపెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక
- రేవంత్ రెడ్డి ఒక 'హైబ్రిడ్' ముఖ్యమంత్రి

## నేడు లోక్ సభ ముందుకు
# డీలిమిటేషన్ బిల్లు

- మహిళా రిజర్వేషన్లను 2029 నుంచి అమలు చేయడానికి వీలుగా 131వ రాజ్యాంగ సవరణ బిల్లు-2026 తీసుకొస్తున్న కేంద్రం



3

## పాలనలో దేశంలోనే తెలంగాణ ఆదర్శం

- ఇతర రాష్ట్రాల అధికారులు అధ్యయనం– రాష్ట్రవ్యాప్తంగా మరో 14 వేల సూపర్ స్పెషాలిటీ బెడ్స్

**సత్తుపల్లి, , ఏప్రిల్ 15 సిరి న్యూస్ :**

ఇందిరమ్మ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమం దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని, తెలంగాణ మోడల్ పాలనను చూసి అనేక రాష్ట్రాల అధికారులు అధ్యయనం చేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి

మిగతా 3వ పేజీలో..







ఆర్డర్లు సిద్ధం చేసిన టీజీ ట్రాన్స్ కో
రాష్ట్రంలో ముదిరిన 'విద్యుత్' మంటలు
పట్టువీడని కార్మికులు.. ప్రభుత్వ అల్టిమేటంపై సీరియస్
చర్చలు లేకుండా ఉద్యోగం పీకేస్తారా?
సమ్మె వీడే ప్రసక్తే లేదని తెగిసి చెప్తున్న కార్మికులు
ప్రభుత్వ తీరుపై తీన్మార్ మల్లన్న గర్జన
'సిరి న్యూస్' కథనాలు ప్రస్తావిస్తూ సర్కార్ పై ఫైర్

# 11 గంటలు డెడ్ లైన్..!!

**20 వేల మంది ఆర్టిజన్ల తొలగింపు సాధ్యమేనా?**

**(హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి, సిరి న్యూస్)**

తెలంగాణ విద్యుత్ రంగంలో మునుపెన్నడూ చూడని రీతిలో పెను సంక్షోభం ముంచుకొస్తోంది. గత ఎనిమిది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా 20 వేల మంది ఆర్టిజన్ కార్మికులు తమ విధులను బహిష్కరించి సమ్మె బాట పట్టడంతో విద్యుత్ సరఫరా వ్యవస్థ ప్రమాదంలో పడింది. ఒకవైపు కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం చావో రేవో అంటూ పోరాడుతుంటే, మరోవైపు ప్రభుత్వం 'ఉద్యోగానికి రాకుంటే తొలగిస్తాం..' అంటూ అల్టిమేటం జారీ చేయడంతో పరిస్థితి యుద్ధ వాతావరణాన్ని తలపిస్తోంది. తెలంగాణలో వెలుగులు నింపే విద్యుత్ శాఖలో ఇప్పుడు చీకట్లు కమ్ముకుంటున్నాయి. వేలాది మంది విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు తమ హక్కుల కోసం సమ్మెకు దిగడం, దానికి ప్రభుత్వం కఠిన నిర్ణయాలతో స్పందించడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఎనిమిది రోజులుగా

మిగతా 2వ పేజీలో..



## మోదీకి మద్దతుగా నారీ ర్యాలీ

- 'నారీ శక్తి వందన్'పై చర్చ జరగనున్న సందర్భంగా..

**హైదరాబాద్, ఏప్రిల్ 15 సిరి న్యూస్ :**

బీజేవైఎం ఆధ్వర్యంలో మహిళల సాధికారతకు మద్దతుగా, అలాగే మహిళలకు 33% రిజర్వేషన్ల బిల్లుకు అనుకూలంగా బీజేపీ¾ రాష్ట్ర మహిళా మోర్చా, యువ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం స్కూటీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు

మిగతా 3వ పేజీలో..

## ప్రపంచాన్ని ఆకట్టుకునేలా
# పర్యాటకాభివృద్ధి

పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి
కుతుబ్ షాహీ టూంబ్స్ లో పనుల పరిశీలన

2





## గ్రామీణాభివృద్ధికి వినూత్న కార్యక్రమాలు రూపొందించాలి

- టీజీ ఐఆర్డీ కు మంత్రి సీతక్క ఆదేశాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 15 సిరి న్యూస్:**

ఎంతోమంది నిపుణులున్న తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (టీజీ ఐఆర్డీ ) గ్రామీణాభివృద్ధిని వేగవంతం చేసేలా వినూత్నమైన కార్యక్రమాలను

మిగతా 2వ పేజీలో..



2

మహిళా బిల్లుకు ఓకే..
## డీలిమిటేషన్ కు నో

- వ్యతిరేకంగా ఓటేస్తామన్న ఖర్గే
- ఖర్గే నివాసంలో ఇండి కూటమి భేటీ

## వడదెబ్బ బాధితులకు
# సత్వర చికిత్స



ప్రతి హాస్పిటల్‌లో ప్రత్యేకంగా ఒక బృందం
వేసవి నేపథ్యంలో హాస్పిటల్లలో ప్రత్యేక ఏర్పాట్లు

3



## మహిళా రిజర్వేషన్లతోపాటు బీసీ బిల్లు పెట్టాలి

- కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి మండిపాటు

2



2

## పాఠశాల స్థలానికి రక్షణ కల్పించాలి

సీఎస్ఆర్ నిధులతో భవనం నిర్మించాలి
అన్యాక్రాంతమైన స్థలాన్ని స్వాధీనపరచుకోవాలి



# గ్రామీణాభివృద్ధికి వినూత్న కార్యక్రమాలు రూపొందించాలి

మొదటిపేజీ తరువాయి

రూపొందించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశించారు. రాజేంద్రనగర్‌లోని సంస్థ కార్యక్రమాలు, కార్యకలాపాలపై ఆమె బుధవారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాల పురోగతిని సీఈవో నిఖిల మంత్రి సీతక్కకు వివరించారు. టీజీ ఐఆర్డీ ద్వారా ఇప్పటివరకు వివిధ విభాగాల పరిధిలో చేపట్టిన శిక్షణల ఫలితాలు, వాటి ప్రభావం గురించి కూడా వివరించారు. ముఖ్యంగా శిక్షణ పూర్తి చేసిన మాస్టర్ ట్రైనర్లు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సర్పంచ్‌లకు శిక్షణ ఇచ్చినట్లు, ప్రస్తుతం వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. సంస్థలోని వివిధ విభాగాల పనితీరును సమగ్రంగా పరిశీలించి మంత్రి సీతక్క పలు కీలక సూచనలు చేశారు. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు స్థానిక సంస్థల విధులు, నిధులు, హక్కులపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు సులభంగా అర్థమయ్యే శిక్షణ సామగ్రిని రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు తమ హక్కులు భాధ్యతలు తెలియజెబితే గ్రామాల అభివృద్ధి సంపూర్ణమవుతుందన్నారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో అమలులో ఉన్న చట్టాలపై స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులకు అవగాహన పెంపొందించే దిశగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను టీజీ ఐఆర్డీ నిర్వహించాలని సూచించారు. ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ అమలులో ఖచ్చితత్వం ఉండేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, సంస్థ ఆడిటోరియం నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రంగాల్లో అత్యున్నత శిక్షణ సంస్థగా పేరుగాంచిన టీజీ ఐఆర్డీ ప్రతిష్ఠను మరింత నిలబెట్టేలా సిబ్బంది శ్రమించాలని మంత్రి సీతక్క సూచించారు. సంస్థ ద్వారా అందించే శిక్షణలు గ్రామీణ పాలనలో నాణ్యతను పెంచేలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సమీక్షలో శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, టీజీ ఐఆర్డీ ప్రొఫెసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# '11 గంటలు' డెడ్ లైన్..!!

మొదటిపేజీ తరువాయి

కొనసాగుతున్న ఈ నిరసన ఇప్పుడు నువ్వానేనా అన్న స్థాయికి చేరుకుంది.

**20వేల మంది కార్మికుల తొలగింపునకు రంగం సిద్ధం**

సమ్మెను అణచివేసే క్రమంలో ప్రభుత్వం అత్యంత కఠినమైన నిర్ణయానికి సిద్ధమైంది. నేడు ఉదయం 11 గంటల లోపు విధుల్లో చేరని పక్షంలో 20 వేల మంది ఆర్టిజన్లను ఉద్యోగాల నుంచి తొలగిస్తామని, వారి స్థానంలో కొత్తవారిని నియమిస్తామని టీజీ ట్రాన్స్ కో ఆదేశాలు జారీ చేసింది. అయితే, మమ్మల్ని తొలగించడం అంత సులభమా?' అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఒక్కో సెక్షన్‌లో సంవత్సరాల తరబడి అనుభవం ఉన్న తమను తొలగిస్తే, కొత్తగా వచ్చే వారికి గ్రిడ్ నిర్వహణ, సాంకేతిక సమస్యల పరిష్కారంపై అవగాహన ఉండదని, ఇది రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను మరింత సంక్షోభంలోకి నెట్టడమేనని వారు హెచ్చరిస్తున్నారు.

**చర్చలు జరపకుండానే..**

తెలంగాణ విద్యుత్ సంస్థల్లో క్షేత్రస్థాయిలో పనిచేసే ఆర్టిజన్లు సుదీర్ఘకాలంగా అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. ఉద్యోగ క్రమబద్ధీకరణ, సమాన పనికి సమాన వేతనం, సరైన భద్రతా ప్రమాణాల కల్పన వంటి డిమాండ్లతో వారు గత ఎనిమిది రోజులుగా రోడ్లపైకి వచ్చారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత పాలకులు 'ఆర్టిజన్లే విద్యుత్ శాఖకు వెన్నెముక.. వారిని ఉద్యోగులుగా గుర్తిస్తాం' అని ఇచ్చిన హామీలు ఇప్పుడు అధికారంలోకి వచ్చాక బుట్ట దాఖలు అయ్యాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి పిలుపు రాకపోవడంతో, సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం లేకుండా పోయింది.



**రాష్ట్రం అంధకారంలోకి వెళ్లనుందా?**

సమ్మె ప్రభావం అప్పుడే క్షేత్రస్థాయిలో కనిపిస్తోంది. సబ్‌స్టేషన్ల నిర్వహణ కుంటుపడింది. గాలివానలు లేదా సాంకేతిక లోపాలు తలెత్తినప్పుడు లైన్లను బాగు చేసే వారు లేక వేలాది గ్రామాలు చీకటిలో మగ్గుతున్నాయి. విద్యుత్ గ్రిడ్ల సమతుల్యత దెబ్బతింటే అది గ్రిడ్ కుప్పకూలడానికి దారితీస్తుంది. అనుభవజ్ఞులైన సిబ్బంది సమ్మెలో ఉండటం వల్ల వ్యవస్థ ఛిన్నాభిన్నం అయ్యే ప్రమాదం ఉంది.

**ఏకపక్ష వైఖరిపై నిరసన**

ప్రజాస్వామ్య పద్ధతిలో కార్మికులను చర్చలకు పిలిచి సమస్యను సామరస్యంగా పరిష్కరించాల్సింది పోయి, బెదిరింపులకు దిగడంపై మేధావి వర్గం కూడా పెదవి విరుస్తోంది. 20 మందిని కాదు.. 20 వేల మందిని తొలగిస్తారా? అంటూ సోషల్ మీడియాలో ప్రభుత్వ తీరుపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏకపక్షంగా ఆర్డర్లు పాస్ చేయడం వల్ల కార్మికుల్లో కసి పెరిగిందే తప్ప, భయం కలగలేదని సమ్మె శిబిరాల వద్ద కనిపిస్తున్న దృశ్యాలు చెబుతున్నాయి.కాగా, ప్రస్తుతం ప్రధాన ట్రేడ్ యూనియన్లు పరోక్షంగా మద్దతు ఇస్తున్నప్పటికీ, అవి కూడా ప్రత్యక్షంగా రంగంలోకి దిగితే విద్యుత్ శాఖ పూర్తిగా స్తంభించిపోవడం ఖాయం.

**ఎటు చూసినా ఉత్కంఠ..**

ప్రభుత్వ నిర్ణయంపై కార్మికులు మాత్రం 'దేనికైనా సిద్ధం.. సమ్మె కొనసాగిస్తాం' అని తెగేసి చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం దిగివచ్చి చర్చలు జరపకపోతే, తెలంగాణలో విద్యుత్ యుద్ధం మరింత ముదిరే అవకాశం ఉంది. సామాన్య ప్రజలు మాత్రం ఈ ఈగోల పోరులో తమ ఇళ్లలో వెలుగులు ఎక్కడ ఆరిపోతాయోనని ఆందోళన చెందుతున్నారు.



**'సిరి న్యూస్' కథనాలను ప్రస్తావించిన తీన్మార్ మల్లన్న**

ఈ ఉద్యమానికి రాజకీయ సెగ కూడా తోడైంది. బుధవారం భువనగిరిలో జరుగుతున్న సమ్మె శిబిరానికి ఎంఎల్సీ తీన్మార్ మల్లన్న చేరుకుని కార్మికులకు సంఘీభావం తెలిపారు. సిరి న్యూస్ దినపత్రికలో వచ్చిన కథనాలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వం కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. నాడు మంత్రులు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆర్టిజన్ల కష్టాలను చూసి కన్నీళ్లు పెట్టుకున్నారు.. ఇప్పుడు అధికారంలోకి రాగానే నిధుల లేమి అంటూ సాకులు చెబుతున్నారా? అని ప్రశ్నించారు. రేపటి నుండి నేను హైదరాబాద్‌లోనే ఉంటాను.. ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తా.. 20 వేల మందిని ఎలా తొలగిస్తారో నేను చూస్తాను అంటూ ప్రభుత్వానికి సవాల్ విసిరారు.



# ప్రపంచాన్ని ఆకట్టుకునేలా పర్యాటకాభివృద్ధి

- **పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి**
- **కుతుబ్ షాహీ టూంబ్స్ లో పనుల పరిశీలన**

**హైదరాబాద్, ఏప్రిల్ 15 సిరి న్యూస్:**

రాష్ట్రంలో అద్భుతమైన చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, ప్రకృతి రమణీయ ప్రదేశాలు ఉన్నాయని, వాటిని ప్రపంచ పర్యాటకులకు పరిచయం చేసేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా వాటిని అభివృద్ధి చేయడంతోపాటు మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామన్నారు. కుతుబ్ షాహీ టూంబ్స్‌లోని ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్‌లో జరుగుతున్న పనులను ఆయన బుధవారం పరిశీలించారు. వక్ఫ్ ట్రిబ్యునల్‌లో కేసు పెండింగ్ గురించి చర్చించారు. ట్రిబ్యునల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను మినహాయించి మిగిలిన పనులను వారంలోగా ప్రారంభించి, వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెవెన్ టూంబ్స్ కటోరా హౌస్, కేబీ మ్యూజియంను ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్‌తో కలిసి పరిశీలించారు.

**టూంబ్స్ నుంచి గోల్కొండ కోటకు రోప్ వే**

కుతుబ్ షాహి టూంబ్స్ నుంచి గోల్కొండ కోట వరకు 1.3 కిలోమీటర్ల రోప్ వే నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు ఏ స్థాయిలో ఉన్నాయని ఆరా తీశారు. క్లియరెన్స్ స్టేజిలో ఉన్నాయని, ఆయా శాఖల నుంచి అనుమతులు వచ్చిన వెంటనే డీపీఆర్ సిద్ధం చేస్తామని అధికారులు చెప్పారు. అనంతరం కటోరా హౌస్‌ను సందర్శించారు. పురావస్తు శాఖ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, కులీకుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని సమన్వయం చేసుకుని డీపీఆర్‌ను సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. కటోరా హౌస్‌ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. కటోరా హౌస్ పరిసర ప్రాంతాల్లో ఉన్న వ్యర్థాలను వెనువెంటనే తొలగించాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. తర్వాత గోల్కొండ కోట సమీపంలోని బస్ స్టాప్ వద్ద ఉన్న ఖాళీ ప్రదేశంలో లాడ్ బజార్ తరహాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాన్నారు. ఈ ప్రతిపాదనలను నేషనల్ మాన్యుమెంట్ మిషన్ అథారిటీకి పంపి అనుమతులు పొందాలని సూచించారు. అక్కడినుంచి ఖజానా బిల్డింగ్ మ్యూజియంకు చేరుకున్నారు. ఎంతో చరిత్రాత్మక, విలువైన కళాఖండాలు ఉన్న ఈ మ్యూజియంను పర్యాటకంగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రదేశంలో చేనేత వస్త్రాల (ఖాదీ) ప్రదర్శనను ఏర్పాటు చేయాలని పురావస్తు, టీజీటీడీసీ, కులీ కుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను ఆదేశించారు. కేబీ మ్యూజియం వెనక భాగంలో ఉన్న ఆక్రమణలను పోలీస్ శాఖ సహకారంతో వారం రోజుల్లో తొలగించాలన్నారు. కార్యక్రమంలో టీజీటీడీసీ ఎండీ గౌతమి, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున రావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళా బిల్లుకు ఓకే.. డీలిమిటేషన్ కు నో

- **వ్యతిరేకంగా ఓటేస్తామన్న ఖర్గే**
- **ఖర్గే నివాసంలో ఇండి కూటమి భేటీ**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 సిరి న్యూస్:**



పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్ల బిల్లు, డీలిమిటేషన్ బిల్లులపై కాంగ్రెస్ సంచలన నిర్ణయం తీసుకుంది. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ డీలిమిటేషన్ బిల్లును మాత్రం వ్యతిరేకిస్తామని ప్రకటించింది. కాగా, దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులకు రంగం సిద్ధమైంది. ఈ రెండు బిల్లులను గురువారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. ఈ క్రమంలో పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహాలు, బిల్లులకు మద్దతు ఇవ్వాలా వద్దా అనే అంశంపై చర్చించేందుకు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమి దిల్లీలోని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున బుధవారం భేటీ అయ్యింది. దాదాపు రెండు గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో కూటమి నేతలు వివిధ అంశాలపై చర్చించారు. ఈ భేటీ అనంతరం ఖర్గే మీడియాతో మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ మద్దతు ఇస్తుందని తెలిపారు. మహిళా రిజర్వేషన్లపై అనాడైనా ఈనాడైనా కాంగ్రెస్‌ది ఒకటే స్టాండ్ అని పేర్కొన్నారు. డీలిమిటేషన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న ట్రిక్కులకు వ్యతిరేకమని, మహిళా రిజర్వేషన్లు అంటూ దొంగ దారిలో డీలిమిటేషన్ అమలు చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని ఆరోపించారు. డీలిమిటేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, పార్లమెంటులో ఈ బిల్లుకు వ్యతిరేకంగా వోటేస్తామని కాంగ్రెస్ పార్టీ వైఖరిని తెలియజేశారు. డీలిమిటేషన్‌పై ఇండి కూటమి పార్టీలు ఏకతాటిపై ఉన్నాయని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసమే హడావుడిగా కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లులను ప్రవేశపెడుతోందని ఆరోపించారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా పార్లమెంటులో సమష్టిగా పోరాడుతామని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండి కూటమి అనుకూలమేనని, కానీ దానిని తీసుకొచ్చే విధానంపైనే అభ్యంతరాలు ఉన్నాయని ఖర్గే చెప్పారు. రిజర్వేషన్ బిల్లుకు డీలిమిటేషన్‌ను ముడిపెట్టి కేంద్రం రాజకీయ కుతంత్రాలు చేస్తోందని ఆరోపించారు. రాజ్యాంగంలోని అధికారాలన్నింటినీ కార్యనిర్వాహక వర్గం తీసుకుంటోందన్నారు. ప్రతిపక్ష పార్టీలను అణచివేయడానికే కేంద్ర ప్రభుత్వం ఇలా చేస్తోందన్నారు. కనీసం జనగణన కూడా పూర్తి చేయకుండా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని విమర్శించారు. కొత్త జనాభా లెక్కల తర్వాతే డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు.

# మహిళా రిజర్వేషన్లతోపాటు బీసీ బిల్లు పెట్టాలి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15:**

మహిళా రిజర్వేషన్‌తోపాటు బీసీలకు కూడా రిజర్వేషన్ పెట్టాలని ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా డీలిమిటేషన్ చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. పార్లమెంట్‌లో తమ గళం వినిపిస్తామన్నారు. ఇలానే జరిగితే తెలంగాణ ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందన్నారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లు ఆమోదం పొందాలంటే మూడింట రెండొంతుల మెజారిటీ కావాలని ఎంపీ రవి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఎంపీ తీవ్రంగా ఖండించారు. సీఎంను నోరు మూసుకుని కూర్చోమంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అహంకారపూరిత మాటలను ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యం అంటే కిషన్ రెడ్డికి విలువ లేదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి మాటలను కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. భారత దేశం ఐక్యంగా ఉండాలని ఇద్దరు కాంగ్రెస్ ప్రధాన మంత్రులు ప్రాణత్యాగం చేశారని ఎంపీ గుర్తు చేశారు. దేశం పట్ల కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉందని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లు ఆమోదం కోసం పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రం హడావుడి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనను రెండింటినీ ఒకటిగా చూపించి ప్రతిపక్షాలు సహకరించడం లేదని ప్రచారం చేస్తున్నదని విమర్శించారు. ఈ రెండు అంశాలు ఒకదానికి ఒకటి సంబంధం లేనివని మల్లు తెలిపారు. రెండింటినీ విడదీసి వేరువేరుగా చర్చించి అమలుకు విధివిధానాలపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంలోనే పురుషులతోపాటు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది

# రాహుల్ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 15 సిరి న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం తన గొంతు వినిపిస్తున్నానని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ తెలిపారు. రాష్ట్రం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఏమైనా చేశారా అని ప్రశ్నించారు. తుపాకీ పట్టుకొని ఆయన ఎవరి పక్కన నిలుచున్నారో అందరికీ తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ కేరళ నుంచి ఎందుకు పోటీ చేశారంటూ రేవంత్ రెడ్డిని ఆయన నిలదీశారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నిక కావ్వడం తెలుగు వాడిగా తనకు గౌరవంగా ఉందన్నారు. తనపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బుధవారం ఢిల్లీలో లక్ష్మణ్ స్పందించారు. నీతులు చెబుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. మహిళల వాటా తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారా.. ఎస్సీ, ఎస్టీ వాటా అడ్డుకోవడానికి కుట్ర పన్నుతున్నారా అంటూ విపక్షాలకు ప్రశ్నలు సంధించారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్యం అంటే డబ్బే అని వ్యంగ్యంగా అన్నారు. దిల్లీకి ఆయన డబ్బుల మూటలు మోశారని విమర్శించారు. నగదు కేంద్రంగా రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. డబ్బున్న వాళ్లకి ఓటు విలువ ఎక్కువ అనేలా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్య హాస్యాస్పదంగా ఉందన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు ముక్కలు చేశారని, జీహెచ్ఎంసీ పరిధిలో 150 సీట్లను 300 చేశారని పేర్కొన్నారు. ఏ శాస్త్రీయ పద్ధతిలో గ్రేటర్ హైదరాబాద్‌ను విభజించారంటూ ఆయన సూటిగా ప్రశ్నించారు. డీలిమిటేషన్ బిల్లు వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా ప్రస్తుతం ఉన్న సీట్ల నిష్పత్తికి అనుగుణంగా అవి పెరుగుతాయని తెలిపారు.

# మూడు నెలలు.. 82 మరణాలు

**హైదరాబాద్ సిరి న్యూస్:**

హైదరాబాద్ నగరంలో రోడ్డు ప్రమాదాలు రోజురోజుకూ పెరుగుతూ ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఏడాది తొలి మూడు నెలల్లోనే 1,091 ప్రమాదాలు నమోదవగా, అందులో 82 మంది ప్రాణాలు కోల్పోయినట్లు నివేదికలు వెల్లడించాయి. అతివేగం, అడ్డదారి ప్రయాణాలు, నిద్రమత్తులో డ్రైవింగ్ ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా పోలీసులు గుర్తించారు.

నగరంలో పెరుగుతున్న వాహనాల రద్దీతో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారి సంఖ్య పెరుగుతోంది. ప్రమాదాలకు గురవుతున్న వారిలో ఎక్కువమంది 19 నుంచి 35 సంవత్సరాల మధ్య వయసు గల యువతేనని అధికారులు తెలిపారు. మొబైల్ ఫోన్లలో వీడియోలు చూస్తూ వాహనాలు నడపడం కూడా ప్రమాదాలకు దారితీస్తోంది. నగరవ్యాప్తంగా 54 ప్రమాదకర ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) పోలీసులు గుర్తించారు. ముఖ్యంగా వీకెండ్లలో మద్యం సేవించి వాహనాలు నడపడం, రహదారులపై గుంతలు ఉండడం వంటి కారణాలు ప్రమాదాలను పెంచుతున్నాయి. ఈ సమస్యలపై చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రమాదాలను తగ్గించేందుకు 'ఎరైవ్-ఎలైవ్' కార్యక్రమంలో భాగంగా 99 రోజుల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ట్రాఫిక్ అధికారులు తెలిపారు. హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం, అతివేగం ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. అలాగే సాయంత్రం 6 నుంచి 9 గంటల మధ్యే అత్యధిక ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించారు. ముఖ్యంగా నగర శివారు ప్రాంతాల్లో ప్రమాదాల సంఖ్య ఎక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. అధికారులు, ప్రజలు కలిసి జాగ్రత్తలు పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# పాఠశాల స్థలానికి రక్షణ కల్పించాలి

- **సీఎస్ఆర్ నిధులతో భవనం నిర్మించాలి**
- **అన్యాక్రాంతమైన స్థలాన్ని స్వాధీనపరచుకోవాలి**
- **విద్యా పరిరక్షణ కమిటీ, పూర్వ విద్యార్థుల ర్యాలీ, ధర్నా**

**హైదరాబాద్, ఏప్రిల్ 15 సిరి న్యూస్:**

పటాన్‌చెరు జెడ్పీహెచ్ఎస్ స్థలాన్ని రక్షించాలని, కాంపౌండ్ వాల్‌తోపాటు పాత భవనాన్ని కూల్చివేయడాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ, పటాన్‌చెరు పాఠశాల పూర్వ విద్యార్థుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో స్థానిక ఫ్రీడం పార్కు నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయం ముందు ధర్నా జరిపి తహసీల్దారుకు మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి, విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర సహ అధ్యక్షుడు అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షుడు వి.సోమశేఖర్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు నరసింహారెడ్డి, పూర్వ విద్యార్థులు బైండ్ల కుమార్, శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ యాభ్యఏయేళ్లపాటు ఉన్నతంగా వెలుగొంది వేలాదిమంది విద్యార్థులను తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాల స్థలానికి ఇలాంటి దుస్థితి రావడం శోచనీయమన్నారు. 13 ఏళ్ల క్రితం పాఠశాల భవనం శిథి□లావస్థలో ఉందని విద్యార్థులను తాత్కాలికంగా ప్రాథమిక పాఠశాల భవనానికి తరలించారని, ఇన్నేళ్ళయినా నూతన భవనం నిర్మించకుండా ఇరుకైన, ఆట స్థలం కూడా లేని ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలోనే ఉన్నత పాఠశాలను కొనసాగించడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అవకాశం దొరికినప్పుడల్లా ఆ స్థలాన్ని ఆక్రమించుకోవాలని కొందరు ప్రయత్నించడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు అనుమతితో నిర్మించిన ప్రహరీని రాత్రికి రాత్రి కూల్చివేయడం చాలా దారుణమని, ప్రహరీ కూలుస్తుంటే పాత భవనం నేలమట్టమైందని తప్పుడు నివేదిక ఇవ్వడం అక్షేపణీయమని అన్నారు. సుప్రీం కోర్టులో సమర్థుడైన లాయర్‌ను ప్రభుత్వం నియమించి ఆ స్థలాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని, కోర్టు అనుమతితో ప్రహరీ నిర్మించినట్టే అదే స్థలంలో సీఆరఎస్ నిధులతో హైస్కూల్ భవనాన్ని నిర్మించి విద్యార్థుల భవిష్యత్తుకు మార్గం సుగమం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఆక్రమించి గుడారాలు ఏర్పాటు చేసుకున్న 9 గుంటల పాఠశాల స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలని జిల్లా అధికారులను డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా పరిరక్షణ కమిటీ, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య యాదవ్, టీపీటీఎఫ్ జిల్లా నాయకులు రాజారెడ్డి, సంజీవయ్య, అశోక్, నాసర్ పటేల్, శ్రీనివాస్‌చారి, ప్రకాష్‌రావు, మల్లికార్జున్, జనార్దన్, టీఎసఈసీ నాయకులు లక్ష్మి, మానస, శ్రీధర్ మహేంద్ర, మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాలు పటాన్‌చెరు నియోజకవర్గస్థాయి నాయకులు ఆశిష్ గౌడ్, విజయ్ కుమార్, ఆర్‌వీఎస్ రవి, వి.రామ్మోహన్, సీనియర్ జర్నలిస్టు రమేష్, నర్సింలు, నాగభూషణం, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.





# మోదీకి మద్దతుగా నారీ ర్యాలీ

**మొదటిపేజీ తరువాయి**

ఎన్.రామచందర్ రావు హాజరయ్యారు. వందలాదిమంది మహిళలు, యువతులు ర్యాలీలో పాల్గొని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ బిల్లుపై హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ 2029 లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నాటికి మహిళలకు 33% రిజర్వేషన్లు అమలు దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్న క్రమంలో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు జరగనున్న పార్లమెంటు సమావేశాల్లో 'నారీ శక్తి వందన్ అధినియమ'పై చర్చ జరగబోతోందన్నారు. ఈ శుభ సందర్భంగా దేశవ్యాప్తంగా మహిళలు ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలుపుతున్నారని, ఆ క్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా, యువమోర్చా ఆధ్వర్యంలో స్కూటీ ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ల అంశం ముప్పయ్యేళ్లుగా పెండింగ్‌లో ఉందని, యూపీఏ ప్రభుత్వ కాలంలో కాంగ్రెస్.. మిత్రపక్షాల ఒత్తిడితో ఈ బిల్లును ముందుకు తీసుకురాలేదని తెలిపారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈ బిల్లును తిరిగి పార్లమెంటులో ప్రవేశపెడుతున్నాంటూ కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లు అమలుకు అడ్డంకులు సృష్టించేలా కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఈ బిల్లు అమలవకుండా చేయాలనే దురుద్దేశంతో కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇండీ అలయెన్స్ పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారని, ఆయన చేస్తున్నది పూర్తిగా తప్పుడు ప్రచారమని అన్నారు. ఇది దేశాన్ని విభజించే రాజకీయాలకు దారి తీసే చర్య అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి మతం, కులం, ప్రాంతాల పేరుతో విభజన రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఆయన రాసిన లేU కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉందని స్పష్టం చేస్తోందన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే స్పష్టంగా చెప్పినందున కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, ముఖ్యంగా తెలంగాణ ప్రజలు, దక్షిణాది ప్రజలు ఈ అబద్ధాల ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లపై పార్లమెంటులో చర్చించనున్న ఈ చరిత్రాత్మక సందర్భంలో తెలంగాణలోని మహిళలందరికీ రామచందర్‌రావు శుభాకాంక్షలు తెలియజేశారు.



# వడదెబ్బ బాధితులకు సత్వర చికిత్స

- **ప్రతి హాస్పిటల్‌లో ప్రత్యేకంగా ఒక బృందం**
- **ఆరోగ్య శాఖ అధికారులకు మంత్రి దామోదర్ ఆదేశాలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 15 సిరి న్యూస్:**

ఎండల తీవ్రత పెరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులకు వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. ప్రభుత్వ దవాఖానలలో తాగు నీటి సౌకర్యం, అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు, వడ దెబ్బ బాధితులకు చికిత్స ఏర్పాట్లు, ఇతర అంశాలపై ఉన్నతాధికారులతో రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో మంత్రి బుధవారం సమీక్షించారు. వడ దెబ్బ బాధితులకు తక్షణమే చికిత్స అందించేందుకు అన్ని హాస్పిటల్స్‌లో ఇప్పటికే ఏర్పాట్లు చేశామంటూ ఇన్, అవుట్ పేషెంట్ల కోసం చేసిన ఏర్పాట్లను అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఇన్, అవుట్ పేషెంట్లు, వారి సహాయకులకు, హాస్పిటల్ సిబ్బందికి తాగు నీరు అందుబాటులో ఉంచాలని, పెద్ద హాస్పిటల్స్‌లో ప్రతి బ్లాక్, ప్రతి ఫ్లోర్‌లో తాగునీరు అందుబాటులో ఉంచాలని, ఆవరణలో అవసరమైనచోట చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉక్కపోత సమస్య ఎక్కువ అవుతున్నందున ఇన్, అవుట్ పేషెంట్లకు, హాస్పిటల్ సిబ్బందికి, డాక్టర్లకు ఇబ్బంది కలగకుండా అవసరమైనచోట ఫ్యాన్లు, కూలర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఐసీయూలు, ఇతర వార్డుల్లో ఏసీలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. దాతల సహకారం తీసుకోవాలని సూచించారు.

**అవగాహనతోనే నివారణ సాధ్యం**

హాస్పిటల్స్, బస్టాండ్లు, ఇతర రద్దీ ప్రాంతాలను ఎంపిక చేసుకుని వడ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సామాజిక మాద్యమాల ద్వారా అవగాహన కల్పించేందుకు అవసరమైన అంశాలు రూపొందించుకోవాలని చెప్పారు. యేటా ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కార్మికులు వడ దెబ్బ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని, వారిని దృష్టిలో పెట్టుకుని అవగాహన కార్యక్రమాలు రూపొందించాలని, పట్టణాల్లో ఆటో, క్యాబ్ డ్రైవర్లు, డెలివరీ బాయ్స్, ఇతర గిగ్ వర్కర్లకు వడదెబ్బపై అవగాహన కల్పించాలని మంత్రి రాజనర్సింహ సూచించారు. వడదెబ్బ బాధితులకు చికిత్స అందించేందుకు అంకిత భావంతో పనిచేసే బృందాన్ని హాస్పిటల్ ఎమర్జెన్సీ ఏరియాలో సిద్ధంగా ఉంచాలని, ఈ బృందంలోని సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.

**జనరేటర్లు సిద్ధంగా ఉండాలి**

వేసవిలో గాలి దుమారాలు, ఈదురు గాలులు, అకాల వర్షాలతో విద్యుత్ సరఫరాలో ఆటంకం కలగవచ్చని, ఇలాంటి సమయాల్లో రోగులకు ఇబ్బంది కలగకుండా వెంటనే జనరేటర్లు ఆన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. దాదాపు అన్ని హాస్పిటల్స్‌లో జనరేటర్లు ఉన్నాయని అధికారులు మంత్రికి తెలిపారు. వెంటనే వాటి పనితీరును పరిశీలించాలని, అవసరమైనచోట మరమ్మతులు చేయించాలని మంత్రి ఆదేశించారు.

**అగ్ని ప్రమాదాల ముప్పు**

వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే ముప్పు ఎక్కువగా ఉంటుందని, షార్ట్ సర్క్యూట్ వల్లే అగ్ని ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని, ఈ నేపథ్యంలో అన్ని హాస్పిటల్స్‌లో పవర్ కేబుల్స్‌ను వెంటనే తనిఖీ చేయించాలని మంత్రి దామోదర్ ఆదేశించారు. అవసరమైనచోట పాత వాటి స్థానంలో కొత్త వైరింగ్ చేయించాలన్నారు. అన్ని హాస్పిటల్స్‌లో ఫైర్ అలార్మ్, స్మోక్ట్ డిటెక్టర్స్ మాక్ డ్రిల్ నిర్వహించాలని సూచించారు. అవసరమైనచోట కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. మంటలను ఆర్పే యంత్రాలు సరిపడ ఉన్నాయో లేవో చూడాలని, వాటి గడువు తేదీలను పరిశీలించాలని ఆదేశించారు. మంటలు ఆర్పే యంత్రాల వినియోగంపై హాస్పిటల్ సిబ్బంది, సెక్యూరిటీకి మరోసారి శిక్షణ ఇవ్వాలని ఉన్నతాధికారులకు మంత్రి సూచించారు. ఫైర్ సేఫ్టీ, షార్ట్ సర్క్యూట్‌కు సంబంధించి చేయాల్సిన, చేయకూడని పనుల గురించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమీపంలోని ఫైర్ స్టేషన్ అధికారులతో హాస్పిటల్ అధికారులు సమన్వయం చేసుకుని ఫైర్ సేఫ్టీ మాక్‌డ్రిల్స్ నిర్వహించాలన్నారు. సమీక్షలో ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, టీజీఎంఎసఐడీసీ ఎండీ డాక్టర్ గౌరవ్ ఉప్పల్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాలనలో దేశంలోనే తెలంగాణ ఆదర్శం

**మొదటిపేజీ తరువాయి**

విక్రమార్క పేర్కొన్నారు. ప్రతి బిడ్డకు చదువు, ప్రతి కుటుంబానికి ఆహార భద్రత, సాగునీరు అందించడమే ఈ ప్రభుత్వ ప్రధాన సంకల్పమని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 14వేల సూపర్ స్పెషాలిటీ బెడ్లను అందుబాటులోకి తెచ్చేందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. వైద్యం, విద్యను రెండు కళ్లుగా భావిస్తూ భారీగా పెట్టుబడులు పెడుతోందని ఆయన నొక్కి చెప్పారు. సత్తుపల్లి ప్రజల కోసం నిర్మించిన వంద పడకల హాస్పిటల్‌ను భట్టి విక్రమార్క రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రారంభించారు. నియోజకవర్గంలోనే అదనంగా కల్లూరులో 50 పడకల హాస్పిటల్‌ను, పెనుబల్లిలో 30 పడకల హాస్పిటల్‌ను కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. వైద్య విద్యను ప్రోత్సహించే దిశగా సత్తుపల్లిలో నర్సింగ్ కళాశాల భవన నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా, ప్రపంచస్థాయి ప్రమాణాలతో రాష్ట్రవ్యాప్తంగా వందకు పైగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మిస్తున్నామని, ఒక్కో పాఠశాలకు సుమారు రూ.200 కోట్లT వెచ్చిస్తున్నామని డిప్యూటీ



సీఎం తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేయడానికి ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించామన్నార□T. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదివే విద్యార్థుల డైట్ చార్జీలను 40% మేర, కాస్మెటిక్ చార్జీలను 200% మేర పెంచినట్లు వివరించారు. జూన్ 2 నుండి ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల మంది విద్యార్థులకు ఉదయంపూట అల్పాహారంతోపాటు ఒక గ్లాసు పాలు, రాగి జావ అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. నియోజకవర్గంలో అనేక విద్యుత్ సబ్‌స్టేషన్లతోపాటు, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ఎకో టూరిజం ప్రాజెక్టును కూడా ప్రారంభించినట్లు చెప్పారు. జిల్లాలో గతంలో 4,11,143 రేషన్ కార్డులు ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అదనంగా 57,088 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిందన్నారు. జిల్లాలో కొన్ని దశాబ్దాలుగా 3,40,236 ఎకరాలకు సాగునీరు అందుతుండగా ప్రస్తుత ప్రభుత్వం అదనంగా 3,16,264 ఎకరాలకు నీరు అందించడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పన, పనుల కోసం ఇప్పటికే రూ.2,500 కోట్లు మంజూరు చేసినట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. చదువుకున్న ప్రతి బిడ్డకు ఉద్యోగం, ప్రతి కుటుంబానికి ఆహార భద్రత సాగునీరు అందించడమే ఇందిరమ్మ రాజ్యపు ప్రధాన సంకల్పం అన్నారు.

**ఇందిరమ్మ ఇళ్లు**

సొంత ఇంటి కల నెరవేర్చుకోవడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున మంజూరు చేస్తున్నామని, ఇది దేశ చరిత్రలోనే అతిపెద్ద ఆర్థిక సహాయమని తెలిపారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మొత్తం 4,50,000 ఇళ్లను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. లబ్ధిదారులు ప్రతి వారం తమ ఇంటి నిర్మాణ ప్రగతిని అప్‌లోడ్ చేస్తే, అధికారులు వెంటనే బిల్లులు చెల్లించేలా పర్యవేక్షిస్తున్నామని చెప్పారు.

**పర్యాటక రంగం అభివృద్ధి**

సత్తుపల్లి సమీపంలోని పులిగుండాల చెరువు, కనకగిరి హిల్స్ ప్రాంతాన్ని ప్రపంచ పర్యాటక పటంలో నిలిచేలా ఎకో టూరిజం ప్రాజెక్టుగా తీర్చిదిద్దుతున్నట్లు ప్రకటించారు. ఈ ప్రాంతం రాష్ట్రానికే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

# నేడు లోక్ సభ ముందుకు డీలిమిటేషన్ బిల్లు

- **మహిళా రిజర్వేషన్లను 2029 నుంచి అమలు చేయడానికి వీలుగా 131వ రాజ్యాంగ సవరణ బిల్లు-2026 తీసుకొస్తున్న కేంద్రం**

**న్యూఢిల్లీ:**

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి అవసరమైన నియోజకవర్గాల పునర్విభజన బిల్లును కేంద్ర ప్రభుత్వం గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ ఈ బిల్లును సభ ముందుకు తీసుకురానున్నారు. బిల్లుపై అనంతరం చర్చ జరగనుంది.

ఈ బిల్లులో లోక్‌సభ స్థానాల సంఖ్యను గరిష్ఠంగా 850కి పెంచాలని కేంద్రం ప్రతిపాదించింది. ఇందులో రాష్ట్రాల నుంచి 815 మంది, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 35 మంది సభ్యులు ఉండేలా ప్రతిపాదనలు ఉన్నాయి. ఇందుకోసం రాజ్యాంగంలోని పలు ఆర్టికల్స్‌కు సవరణలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం 543 స్థానాలకే లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయి. మహిళా రిజర్వేషన్ల అమలుకు అనుగుణంగా 2029 నుంచి ఈ మార్పులు అమల్లోకి వచ్చేలా కేంద్రం ప్రణాళిక రూపొందిస్తోంది. జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్‌లు 55, 81, 82, 170 తదితరాలకు సవరణలు ప్రతిపాదించారు. ఈ ప్రక్రియను అమలు చేయడానికి సుప్రీంకోర్టు ప్రస్తుత లేదా మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేయనున్నారు. ఈ కమిషన్ రాష్ట్రాల వారీగా లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల సంఖ్యను నిర్ణయించి, వాటి పునర్విభజన చేపడుతుంది. అయితే లోక్‌సభ స్థానాలను 850కి పెంచే విధానం ఏ ప్రాతిపదికన ఉంటుందనే అంశంపై ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వలేదు. పార్లమెంటులో జరిగే చర్చల అనంతరం రాష్ట్రాల వారీగా స్థానాల పెంపుపై పూర్తి వివరాలు వెలువడే అవకాశం ఉంది.



# నిర్లక్ష్యం.. ప్రాణాంతకం

**హైదరాబాద్, ఏప్రిల్ 15 సిరి న్యూస్:**

అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, చిన్నపాటి నిర్లక్ష్యమే ప్రాణాంతకమవుతుందని శాంతిభద్రతల విభాగం అదనపు డిజిపి మహేష్ ఎం. భగవత్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం డిజిపి కార్యాలయంలో అగ్నిమాపక శాఖ అధికారులు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు కంగారుపడకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించడం ద్వారా ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే 101 నంబరుకు సమాచారం అందిస్తూనే మంటలు చెలరేగగానే భవనాన్ని తక్షణమే ఖాళీ చేయాలని, కిందకు రావడానికి లిఫ్టులు వాడకుండా మెట్ల మార్గాన్ని ఎంచుకోవాలని స్పష్టం చేశారు. ఒకవేళ భవనంలో పొగ ఎక్కువగా వ్యాపిస్తే ఊపిరాడకపోయే ప్రమాదం ఉన్నపుడు నేల మీద పాకుతూ వెళ్లడం శ్రేయస్కరమని, ముక్కుకు తడిగుడ్డ కట్టుకుని సురక్షిత ప్రాంతానికి చేరుకోవాలని వివరించారు. ఒంటికి మంటలు అంటుకుంటే పరుగెత్తకుండా వెంటనే నేలపై పడుకుని దొర్లడం ద్వారా మంటలను అదుపు చేయవచ్చని, అలాగే పాఠశాలలు, హాస్పిటల్స్, బహుళ అంతస్తుల భవనాల్లో భద్రతపై ప్రతి పౌరుడూ కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు.

# దక్షిణాదికి ప్రాతినిధ్యం తగ్గితే ఉద్యమమే

- **డీలిమిటేషన్ రాజకీయ సవరణగా మిగలొద్దు**
- **మహిళా రిజర్వేషన్లకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు**
- **పునర్విభజనతో ముడిపెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నాం**
- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక**
- **రేవంత్ రెడ్డి ఒక 'హైబ్రిడ్' ముఖ్యమంత్రి**
- **ఆయన రాజకీయ వైఖరిలో స్థిరత్వం లేదు**

**హైదరాబాద్, ఏప్రిల్ 15 సిరి న్యూస్ :**

పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న డీలిమిటేషన్ బిల్లులో ఉన్న అస్పష్టతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాల లోక్‌సభ సీట్ల శాతం 24% గానే కొనసాగాలని, దీనిని మార్చే ప్రయత్నం చేస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యంతో ఆడుకుంటే తీవ్రమైన తిరుగుబాటు వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పాలనను కేవలం రాజకీయాల మీద కాక ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలని పలు న్యూస్ ఏజెన్సీలతోపాటు ఫీర్జాదిగూడ మీటింగ్‌లో మాట్లాడిన కేటీఆర్ సూచించారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వడమే కాక అసెంబ్లీ, కౌన్సిల్‌లో ఏకగ్రీవ తీర్మానాలు కూడా చేసిందని గుర్తు చేశారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50%, మార్కెట్ కమిటీల్లో 33% రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా మహిళా సాధికారత పట్ల తమకున్న అచంచలమైన నిబద్ధతను చాటుకున్నామన్నారు. అయితే మహిళా రిజర్వేషన్లను నియోజకవర్గాల పునర్విభజన (డిలిమిటేషన్), రాజ్యాంగ సవరణలతో అనవసరంగా ముడిపెట్టడాన్ని కేటీఆర్ తీవ్రంగా వ్యతిరేకించారు. అత్యంత సరళమైన విషయాన్ని కేంద్రం ఎందుకు సంక్లిష్టం చేస్తోందని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్లను వెంటనే అమలు చేయండి. పార్లమెంటులో 543 సీట్లు ఉన్నాయి, అక్కడ వర్తింపజేయండి. తెలంగాణలో 119 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి.. ఇక్కడా అమలు చేయండి. సీట్ల పెంపు, పునర్విభజనతో ముడిపెట్టి ఎందుకు అయోమయాన్ని సృష్టిస్తున్నారు అని నిలదీశారు. రాజ్యాంగ విధివిధానాల ప్రకారం మొదట జనగణన, తర్వాత నియోజకవర్గాల పునర్విభజన, ఆ తర్వాతే నిర్మాణాత్మక మార్పులు జరగాలని కేటీఆర్ స్పష్టం చేశారు. దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు విఘాతం కలగని ఏ సహేతుకమైన ప్రతిపాదనకైనా బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందని, కానీ దక్షిణాదికి అన్యాయం చేసే ప్రయత్నం జరిగితే మాత్రం తీవ్రంగా ప్రతిఘటిస్తామని, అవసరమైతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. పార్లమెంటులో ప్రవేశపెట్టే బిల్లులో ఉన్న అస్పష్టతలపై ఆందోళన వ్యక్తం చేశారు. 50% సీట్లు పెరుగుతాయని కేంద్ర నేతలు చెబుతున్నప్పటికీ బిల్లులో మాత్రం ఆ ప్రస్తావన లేదన్నారు. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై 202223 నుంచే బీఆర్ఎస్ గళమెత్తుతోందంటూ కేవలం జనాభా ప్రాతిపదికన పార్లమెంటు సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పునరుద్ఘాటించారు. 1971లో పార్లమెంటు సీట్లపై విధించిన స్తంభన జనాభా నియంత్రణ ప్రాతిపదికన జరిగిందని కేటీఆర్ గుర్తు చేశారు. గత ఐదు దశాబ్దాలుగా దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ చర్యలను విజయవంతంగా అమలు చేశాయని తెలిపారు. జాతీయ జనాభా విధానాన్ని తూచా తప్పకుండా పాటించినందుకు ఇప్పుడు మమ్మల్ని శిక్షిస్తారా అని ఆయన కేంద్రాన్ని ప్రశ్నించారు. ప్రస్తుతం లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం సుమారు 24% ఉందని, ఈ శాతాన్ని ఏ స్థితిలోనైనా కాపాడాలని నొక్కి చెప్పారు. 0.01% శాతం తగ్గుదల కూడా మాకు ఆమోదయోగ్యం కాదు.. దీనిని మార్చే ప్రయత్నం చేస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదన్నారు. ఈ ఆందోళనలను పట్టించుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 'మీరు ఒక నిప్పుల కుంపటి మీద కూర్చున్నారు. దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యంతో ఆడుకుంటే తీవ్రమైన తిరుగుబాటు వస్తుంది అని అన్నారు. ఇలాంటి చర్యలను అడ్డుకునేందుకు ఇతర పార్టీలతో కలిసి పనిచేస్తామని చెప్పారు.

**రేవంత్ హైబ్రిడ్ ముఖ్యమంత్రి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పిస్తూ ఆయనను ఒక 'హైబ్రిడ్ ముఖ్యమంత్రి'గా కేటీఆర్ అభివర్ణించారు. రేవంత్ రాజకీయ వైఖరిలో స్థిరత్వం లేదని, ఉదయం ఆయన కాంగ్రెస్‌కు ప్రతినిధిగా ఉంటారు.. సాయంత్రానికి బీజేపీతో కలిసిపోతారు.. సహజంగానే ఇలాంటి హైబ్రిడ్ విధానం ఆయన పాలనలో కూడా కనిపిస్తోంది అని వ్యాఖ్యానించారు. ఇతరుల నుంచి నిబంధనలు కోరుతున్న ముఖ్యమంత్రి హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించే ప్రతిపాదన విషయంలో జీహెచ్ఎంసీ ప్రతినిధులు, జెడ్పీటీసీ సభ్యులు లేదా ఎమ్మెల్యేలను ఎందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. మీకో విధానం, ఇతరులకో విధానం అంటే కుదరదు. ఒక జాతీయ పార్టీగా కాంగ్రెస్ పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేయకుండా స్పష్టతతో, బాధ్యతతో మాట్లాడాలి అని ఆయన హితవు పలికారు.

**ముప్పై నెలలు అవుతున్నా నెరవేరని హామీలు**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేండ్లు అయింది.. ఎన్నికలలో అడ్డగోలుగా హామీలకు గ్రామీణ అమాయకులు నమ్మి ఓట్లు వేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది అని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. జిల్లా ప్రజలు మాత్రం కాంగ్రెస్ మాటలు నమ్మలేదని, ఒక్క సీటు కూడా వాళ్ళకు ఇవ్వలేదంటూ పీర్జాదిగూడ ప్రజలకు అభినందనలు తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ డివిజన్‌నుంచి పెద్దఎత్తున బీఆర్ఎస్ లోకి చేరికల సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్తకు రూ.4000, కోడలికి రూ.2500 ఇస్తాం అన్నారు.. ఆషాఢం సేల్ లెక్క అడ్డగోలు హామీలు ఇచ్చుకుంటూ పోయారు. ముఖ్యమంత్రి గారూ.. మీరు ఇస్తామన్న స్కూటీలు ఎక్కడ, మహిళలకు ఇస్తామన్న రూ.2,500 ఎక్కడ అని అడిగితే ఎంత కండలు తిరిగిన మొగోడు అయినా మూడు నెలల్లో పిల్లలు పుట్టించరు కదా అన్నాడన్నారు. అయితే మూడు నెలలు కాదు.. 30 నెలలు అయినా పుట్టకపోతే ఏం అంటారు అని కేటీఆర్



సీఎం రేవంత్‌ను ప్రశ్నించారు. ఆడ పిల్ల పుడితే రూ.13వేలు, మగ పిలగాడు పుడితే రూ.12వేలు ఇచ్చి తల్లీబిడ్డను ఇంటి దగ్గర దించి వచ్చేలా నాడు కేసీఆర్ సంక్షేమ పథకాలు అందించారని గుర్తు చేస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అనేక పథకాలు రద్దయ్యాయని తెలిపారు. హైడ్రాబాద్‌లో ఎవరైనా సంతోషంగా ఉన్నారంటే ఇద్దరే ఇద్దరు.. ఒకరు దొంగలు, మరొకరు దోమలు అని కేటీఆర్ వ్యంగ్యంగా అన్నారు. హైదరాబాద్‌లో ఎక్కడపడితే అక్కడ భూములు కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌కు దోమలబాదు, దోమలగూడ అని పేరు పెట్టమని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రికి తాను అసెంబ్లీలో చెప్పానన్నారు. కేసీఆర్‌ను బద్నాం చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి తప్పించుకునే ఆలోచనలో ముఖ్యమంత్రి ఉన్నారని కేటీఆర్ ఆరోపించారు. తప్పించుకునే పరిస్థితి లేదు.. వాళ్ళను కచ్చితంగా నిలదీయాలి అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఉప్పల్ ఫ్లైఓవర్ నిర్మాణం భూమి పుట్టినప్పటి నుండి నడుస్తోంది. కేంద్ర ప్రభుత్వం చేపట్టి ఎనిమిదేండ్లయింది.. ఈ ప్రాజెక్టు పని ఎక్కడిది అక్కడే ఉందని విమర్శించారు. తాము కడతాం అంటే లేదు లేదు తామే కడతాం అని కేంద్రం అన్నదన్నారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఈ జిల్లాలో మూడుకు మూడు క్లీన్ స్వీప్ చేశామన్నారు. సెప్టెంబర్‌లోనో అక్టోబరులోనో జీహెచఎంసీ ఎన్నికలు అంటున్నారు.. వాళ్లను గెలిపిస్తే ఇక్కడకు మళ్ళీ బుల్డోజర్ వస్తుంది.. అందుకే బీఆరఎస్‌కి ఓటు వేయాలి అని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. మీకు అండగా ఉంటాం అని చెప్పారు.

## గీతా కాలేజ్ విద్యార్థులను సన్మానించిన జిల్లా కలెక్టర్



**తూప్రాన్ ఏప్రిల్ 15 సిరి న్యూస్**

తూప్రాన్ పట్టణ పరిధిలోని గీతా కాలేజ్ విద్యార్థులను బుధవారం రోజు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అభినందించి సన్మానించారు ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో టాపర్లుగా నిలిచిన గీతా జూనియర్ కళాశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ఘ నంగా సన్మానించారు తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కళాశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులను మెమెంటో శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని గొప్పగా నిర్దేశించుకుని అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవాలని కష్టపడి చదివించిన తల్లిదండ్రులు గర్వపడేలా మన భారతదేశం గర్వించే విధంగా ముందుకు సాగాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ జయచంద్రా రెడ్డి తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఎంఈవో సత్యనారాయణ మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రాఘవేందర్ గౌడ్ వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ టి రాజు ఇంచార్జి ప్రిన్సిపాల్ సుధారాణి వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు సిబ్బంది పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య



**మునిపల్లి ఏప్రిల్ 15 (సిరి న్యూస్)**

ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య అందుతుందని మేళాసంఘం గ్రామ సర్పంచ్ లక్ష్మీ సంగమేశ్వర్ పేర్కొన్నారు. గ్రామానికి చెందిన కవిలే స్వప్న-నర్సింలు కుమార్తె మహేశ్వరి ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో 1000 మార్కులకు గాను 990 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న సందర్భంగా స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం నాడు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. నిరుపేద కుటుంబానికి చెందినప్పటికీ పట్టుదల స్ఫూర్తితో మహేశ్వరి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మార్కులు సాధించి గ్రామానికి ఆదర్శంగా నిలిచిందని ఆమె కొనియాడారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలు బలోపితంగా ఉన్నాయనడానికి మహేశ్వరి సాధించిన విజయమే ఉదాహరణగా చెప్పుకోవచ్చని ఆమె ప్రభుత్వ పాఠశాలల పనితీరును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంజయ్య,మాజీ ఉపసర్పంచ్ కుప్నాగారం సంగమేశ్వర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శశికళ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు సునీత ఉపాధ్యాయులు భానుప్రకాష్, వీరన్న, శ్రీకాంత్ గ్రామ పెద్దలు పడమటి సంగన్న ఖ్యాతం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు



**రామచంద్రపురం, ఏప్రిల్ 15 (సిరి న్యూస్):**

ఆర్‌సీ పురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కార్నర్ స్టోన్ స్కూల్ లో "అరైవ్ అలైవ్" కార్యక్రమం మూడవ రోజు భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది విద్యార్థులు, 65 మంది స్కూల్ బస్ డ్రైవర్లు, 30 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సైబరాబాద్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ ట్రాఫిక్ విభాగం ఏసీపీ ఆది మూర్తి, ఆర్‌సీ పురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ విద్యా సాగర్ రెడ్డి, చందానగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ విజయ్, కార్నర్ స్టోన్ స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ.. ఉపాధి అవకాశాలు

**రామాయంపేట, ఏప్రిల్ 15(సిరి న్యూస్ )**

ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు అద్భుతమైన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. షాద్‌నగర్‌లోని ప్రథమ్ మల్టీ స్కిల్లింగ్ ట్రైనింగ్ సెంటర్‌లో హోటల్ మేనేజ్‌మెంట్ రంగానికి సంబంధించిన ఫుడ్ అండ్ బెవరేజ్ సర్వీస్, హౌస్ కీపింగ్, ఫుడ్ ప్రొడక్షన్ మరియు డేటా ఎంట్రీ కోర్సుల్లో ఉచిత వృత్తి విద్యా శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు హైదరాబాద్‌లోని ప్రముఖ స్టార్ హోటళ్లు మరియు రిసార్ట్స్‌లో వంద శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి.

**శిక్షణ అర్హతలు మరియు అడ్మిషన్ల వివరాలు.**

ఈ శిక్షణలో చేరాలనుకునే అభ్యర్థులు 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ లేదా ఏదైనా వృత్తి విద్యా కోర్సు చదివి ఉండాలి. పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారు లేదా ఫెయిల్ అయిన వారు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. దరఖాస్తుదారుల వయస్సు 18 నుండి 30 ఏళ్ల మధ్య ఉండాలి. మొత్తం వంద సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నందున ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, పదో తరగతి మార్కుల మెమో జిరాక్స్ మరియు మూడు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో హన్మకొండలోని భీమారం సెంటర్‌లో సంప్రదించాల్సి ఉంటుంది.

**ఉచిత వసతి మరియు శిక్షణ సదుపాయాలు.**

ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ కాలంలో ఉచితంగా భోజన వసతితో పాటు నివాసం కూడా కల్పిస్తారు. అలాగే యూనిఫాం మరియు స్టడీ మెటీరియల్ కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుంది. అడ్మిషన్ల ప్రక్రియ ఏప్రిల్ 16 నుండి ప్రారంభమవుతుంది. దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 20 చివరి తేదీగా నిర్ణయించారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతు న్నారు. పూర్తి వివరాల కోసం ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ శ్రీహరి సింగును 9063486822 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చు.

# జిల్లాలో నాలుగు డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు

- **ఈనెల 18న మంత్రి దామోదర్ చేతుల మీదుగా ప్రారంభం**
- **జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య**

**జోగిపేట, ఏప్రిల్ 15 (సిరి న్యూస్)::**



జిల్లాలోని పటాన్‌చెరువు, నారాయణఖేడ్, సంగారెడ్డి, జోగిపేటలలో డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు అవుతున్నట్లు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య తెలిపారు.జోగిపేట పట్టణంలో టీఎంఎఫ్‌డీ స్కీం కింద మంజూరైన రూ.60 లక్షలతో డిజిటల్ లైబ్రరీ భవనం పనులు పూర్తి అయ్యాయని భవనాన్ని ఈనెల 18వ తేదీన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సి.దామోదర్ రాజనర్సింహ ప్రారంభించనున్నారని చెప్పారు.బుధవారం ఆయన జోగిపేట లైబ్రరీని సందర్శించారు. నూతనంగా నిర్మించిన భవనాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ)ద్వారా లైబ్రరీ పోస్టుల నియామకానికి కమిషన్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హయాంలో లైబ్రరీ పోస్టులు భర్తీ చేసారని అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి నియామకాలు జరగలేదన్నారు. జిల్లాలో 40 లైబ్రరీలు ఉండగా వీటిలో 19 ఖాళీలున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గ్రం«ధాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్‌తో పాటు జిల్లా అధికారులు హజరు కానున్నారన్నారు. డిజిటల్ లైబ్రరీలో సుమారుగా రూ.10 లక్షలతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రూ.5 లక్షలతో 5 కంప్యూటర్‌లు, రూ.85వేలతో పుస్తకాలు, రూ.50వేలతో రెండు ప్రింటర్స్, రూ.40 వేలతో 6 సీసీ కెమెరాలు రూ.2.75 లక్షలతో ఫర్నీచర్‌ను సీఎస్‌ఆర్ ఫండ్స్ ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ అవకాశాల్లో పోటీ పెరగడంతో దానికి అనుగుణంతా నిరుద్యోగ యువకులు, విద్యార్థులు సిద్ధమయ్యే విధంగా డిజిటలైజేషన్‌ను చేస్తున్నట్లు తెలిపారు. . ఈనెల 18వ తేదిన మంత్రి పర్యటన ఏర్పాట్లపై స్థానిక అధికారులకు ఆదేశించారు. జోగిపేట గ్రంధాలయ అధికారి రాజ్‌కుమార్, డిప్యూటీ జిల్లా గ్రంధాలయ శాఖ అధికారి వంశీకృష్ణలు ఆయన వెంట ఉన్నారు.

# సమాజ ఐక్యత కోసం కరపత్రం విడుదల

- **ధార్మిక చైతన్యానికి పునాది హిందూ సమ్మేళనం**

**జిన్నారం ఏప్రిల్ 15 సిరి న్యూస్**

జిన్నారం మండల కేంద్రంలో హిందూ సమ్మేళన కరపత్రాన్ని బుధవారం విడుదల చేశారు. 19 వ తారీకు నిర్వహించే హిందూ సమ్మేళన కార్యక్రమం జిన్నారం లోని ఎన్ఎస్ఆర్ గార్డెన్ లో జరగ నుంది.గౌరవ అధ్యక్షులు జాంగిర్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో ఐక్యత, సాం స్కృతిక, విలువలను పెంపొందించడం లక్ష్యమని తెలిపారు. భారతీయ సంప్రదాయాలు,ఆచారాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.సమ్మేళనాని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు, స్థానిక నాయకులు హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్ర మంలో అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఆనంద్ చారి, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ పంతులు, రామ్మూర్తి, మ చ్చేందర్, పర్వతాలు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.



## "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన



**రామచంద్రపురం, ఏప్రిల్ 15 (సిరి న్యూస్):**

"అరైవ్ అలైవ్" కార్యక్రమం 3వ రోజు భాగంగా పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో పటాన్‌చెరులోని శిశువిహార్ పాఠశాల లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ పెట్టుకోవడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే విద్యార్థులు తమ తల్లిదండ్రులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించేలా చైతన్యం కల్పించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్తకు ఎమ్మెల్యే జీఎంఆర్ ఆర్థిక సహాయం

**రామచంద్రపురం, ఏప్రిల్ 15, (సిరి న్యూస్):**

తనను నమ్ముకున్న కార్యకర్తకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అండగా నిలిచారు. రామచంద్రపురం డివిజన్ ఎస్ఎన్ కాలనీకి చెందిన యూసుబ్ క్యాన్సర్‌తో అనారోగ్యానికి గురి కావడంతో ఎమ్మెల్యే ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా తక్షణ చికిత్స కోసం రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందజేసి, మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యకర్తల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

**తూప్రాన్ ఏప్రిల్ 15 సిరి న్యూస్**

తూప్రాన్ మున్సిపల్ పరిధి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థిని విద్యార్థులను బుధవారం రోజు మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అభినందించి క్యాస్ట్ ఇన్కమ్ లోకల్ సర్టిఫికెట్స్ ను అందజేశారు ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఎంతో గొప్ప ఉన్నతమైన పదవులను పొందిన వారు ఉన్నారని ప్రభుత్వ పాఠశాల అనగానే చిన్నతనంగా భావించకుండా మీరు మంచిగా చదువుకుంటే చదువు ఎక్కడైనా ఒక్కటే అని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నంత మాత్రాన ప్రభుత్వ ఉద్యోగాలు రావని ప్రైవేటు జాబులు రావని నిరాశ చెందకుండా మీరు చదువుకునే సమయంలో శ్రద్ధతో బుద్ధిగా వింటూ చదువు కుంటే



అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు చెప్పారు కార్యక్రమంలో ఆర్ డి ఓ జయ చంద్రారెడ్డి తూప్రాన్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఎంఈవో సత్యనారాయణ మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ కొక్కొండ సమత కాశిరెడ్డి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు రెవిన్యూ మున్సిపల్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# మండల సభలకు పకడ్బందీ ఏర్పాట్లు

- వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి.
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ ఏప్రిల్,15(సిరిన్యూస్)**




ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 21న అన్ని మండల కేంద్రాలు,04 మున్సిపాల్టీలో నిర్వహించనున్న సభలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ . అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా అధికారులకు పలు సూచనలు చేశారు.ముందస్తుగానే సభా వేదికలను సందర్శించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఎంపీడీఓలు, తహసీల్దార్లతో, ఇతర మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో సమావేశమై తగు సూచనలు చేయాలన్నారు. సభలు నిర్వహించే ప్రదేశాలలో తగిన నీడ, తాగునీరు వంటి కనీస వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, నూతన రేషన్ కార్డుల పంపిణీ,సన్న బియ్యం పంపిణీ, గృహలక్ష్మి, మహాలక్ష్మి, ఇందిరా మహిళా శక్తి పథకం,కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సన్న వడ్ల బోనస్,ఇతర సంక్షేమ పథకాల గురించి సభలలో అవగాహన కల్పించడంతో పాటు,ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్దిదారుల వివరాలు చదివి వినిపించాలని, లబ్ధిదారులతో వారి అనుభవాలను ప్రజలకు తెలియజేసేలా చూడాలన్నారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వంటి వాటికి సంబంధించి గ్రామ సభలలో వచ్చిన అర్జీలను మండల సభలకు ముందు తప్పనిసరిగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సభలకు ప్రజాప్రతినిధులను తప్పనిసరిగా ఆహ్వానించాలని, అందరూ భాగస్వాములు అయ్యేలా చొరవ చూపాలన్నారు. సభ ప్రారంభ సమయంలో ప్రోటోకాల్ ప్రకారం ముందుగా రాష్ట్ర గేయం, వినిపించాలన్నారు.రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంపొందించేందుకు ఉద్దేశించిన అరైవ్–అలైవ్ కార్యక్రమం గురించి సభల్లో తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రహదారి నియమాలు పాటించాలి

- ప్రజల ప్రాణాల భద్రతే పోలీసు లక్ష్యం.
- కళ్ళకల్ సభలో.
- ఐజి చంద్రశేఖర్ రెడ్డ

**రామాయంపేట, (కళ్ళకల్)ఏప్రిల్ 15(సిరి న్యూస్)**



రహదారి నియమాలు పాటిస్తూ వాహనదారులు బాధ్యతతో వాహనాలు నడిపితే రహదారి ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చునని,ప్రజల ప్రాణల భద్రతే పోలీస్ శాఖ లక్ష్యంగా పనిచేస్తుందని ఐ.జి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.మనోహరాబాద్ మండలంలోని కలకల్ లో జరిగిన అరయ్–ఆలైవ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐ జీ చంద్ర శేఖర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.డ్రైవర్స్ కు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించి, డ్రైవర్లకు పలు కంటి పరీక్షలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఐ జీ చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధ నల పట్ల బాధ్యతాయుత ప్రవర్తనను ప్రజలు అలవాటు చేసుకోవాలన్నారు.మైనర్ లు వాహనాలు నడపకూడదని, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ వంటి వాటి గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. స్కూల్ బస్సులు ఫిట్ నెస్ కలిగి ఉండేలా చూడాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..ట్రాఫిక్ రూల్స్ పాటించాలని,వాహన చోదకులు హెల్మెట్ తప్పక తీసుకోవాలన్నారు. రోడ్డు పై ప్రయాణించేటపుడు ఎదుటి వారి అజగ్రత్తలను కూడా గమనించి ప్రయాణించాలన్నారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలను నివారించాలనీ,ప్రతి సం; దాదాపు 7000 ప్రమాదాలు జరుగుతున్నాయని, జాగ్రత్త లే ప్రమాదాల నివారణకు మార్గమన్నారు. సమావేశంలో రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయా చంద్రారెడ్డి, డీఎస్పీలు, స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ట్రాఫిక్ నిబంధనలపై పోలీసుల అవగాహన

- రామాయంపేటలో విద్యార్థుల మానవహారం..

**రామాయంపేట, ఏప్రిల్ 15(సిరి న్యూస్)**




మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో బుధవారం ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్–అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. సీఐ వెంకట్ రాజ గౌడ్, ఎస్సై బాలరాజు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినిలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన అధికారులు ర్యాలీ నిర్వహించారు. డిగ్రీ కళాశాల నుండి సిద్దిపేట చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామంటూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ ఉల్లంఘనలు చేపడితే జరిగే అనర్థాలు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు జరిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. తాము ట్రాఫిక్ నిబంధనలు పాటించడమే కాకుండా తమ తల్లిదండ్రులు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా అవగాహన కల్పించాలని సిఐ వెంకట్రాజ గౌడ్ సూచించారు. సమావేశంలో ఎస్సై 2 నరేష్. పోలీస్ సిబ్బంది, మహిళా డిగ్రీ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# నిన్న నో హెల్మెట్.. నో ఎంట్రీ

- నేడు'మిషన్ భగీరథ
- నీటి వృథాపై,
- రోడ్లపై వ్యర్థాలు వేసిన జరిమానా తీర్మానం.
- అదే ఆదర్శం..
- చైతన్యము లో అగ్రగామి నందగోకుల్.

**రామాయంపేట, (నిజాంపేట) ఏప్రిల్ 15,(సిరి న్యూస్):**



నిన్న హెల్మెట్ లేనిదే గ్రామంలోకి రావద్దంటూ తీర్మానం చేసిన పాలకవర్గం.. నేడు మిషన్ భగీరథ నీటి వృథాపై తీర్మానం చేసింది. మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో బుధవారం సానిక సర్పంచ్ భాను ప్రకాష్ రెడి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు అధికారులు హాజరై గ్రామంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా వేసవికాలం దృష్టిలో ఉంచుకొని మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న మంచినీటిని వృథా చేయవద్దని, అలా కాదని చేస్తే రూ 500 వందల జరిమానా విధించడం జరిగింది. అలాగే గ్రామ చుట్టు పక్కల ఉన్న పౌల్ట్రీ ఫార్మ్ యజ మానులు వ్యర్థాలను రోడ్లపై వేసిన రూ 1వెయ్యి పెనాల్టీ విధిస్తామని గ్రామపంచాయతీ తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, పాలకవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమానికి సంపూర్ణ సహకారం

**ఎమ్మెల్యే జీఎంఆర్**



**రామచంద్రపురం, ఏప్రిల్ 15, (సిరి న్యూస్):**

పటాన్‌చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. రామచంద్రపురం ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కాశీ, అయోధ్య, ఢిల్లీ విహారయాత్రను ఆయన ప్రారంభించి, రూ.15 లక్షల సొంత నిధులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెన్షనర్లు తమ అనుభవంతో నియోజకవర్గ అభివృద్ధికి సూచనలు అందించాలని కోరారు. పెన్షనర్ల సంక్షేమానికి కృషి చేస్తూనే వారికి సొంత భవనం నిర్మించి ఇచ్చామని తెలిపారు. ఎమ్మెల్యేకు పెన్షనర్లు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య, గూడెం మధుసూదన్ రెడ్డి, పరమేష్ యాదవ్, ఐలేష్, ప్రమోద్ గౌడ్, పెన్షనర్ల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల సమ్మె.. మౌన నిరసన



**రామచంద్రపురం, ఏప్రిల్ 15 (సిరి న్యూస్):**

విద్యుత్ కార్మికుల సమ్మె 8వ రోజుకు చేరుకుంది. పటాన్‌చెరు డివిజన్ కార్యాలయం ఎదుట రాష్ట్ర ఆర్టిజన్ కార్మికుల జేఏసీ పిలుపు మేరకు కార్మికులు మౌనవ్రతం చేపట్టి నల్ల గుడ్డలు నోటికి కట్టుకొని నిరసన తెలిపారు.ఈ కార్యక్రమానికి కంపెనీ నాయకులు హాజరై కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించినప్పటికీ ప్రభుత్వం, యాజమాన్యం పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పర్వయ్య, కార్యదర్శి రఘు, స్వరూప్, అశోక్, మురళి, స్వామి, మహేష్, శ్రీనివాస్, లక్ష్మీబాయి, స్వప్న తదితర కార్మికులు పాల్గొన్నారు.


# సంభాషణ, ప్రభావంపై గీతంలో కార్యశాల



**రామచంద్రపురం, ఏప్రిల్ 15, (సిరి న్యూస్):**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యా ఆవిష్కరణ, పురోగతి కేంద్రం (సీఏఐఏ) ఆధ్వర్యంలో ఏప్రిల్ 21న ‘సంభాషణ, ప్రభావం’పై ఒకరోజు కార్యశాల నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుంది.సీఏఐఏకు చెందిన మోసెస్ కొటికెల తెలిపిన వివరాల ప్రకారం, విద్యా నాయకత్వం, సమర్థవంతమైన సంభాషణ నైపుణ్యాల అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యశాలను నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో నాయకత్వం, ప్రవర్తనా సలహాదారు జూజర్ శుక్లా హస్తక్ ప్రధాన వక్తగా పాల్గొననున్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు




**మునిపల్లి ఏప్రిల్ 15(సిరి న్యూస్)**

ప్రజాపాలనలో భాగంగా రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ వంటి అంశాలపై అవగాహన కలిగించేందుకుగాను అరైవ్ –అలైవ్ కార్యక్రమాన్ని గురువారం నాడు నిర్వహిస్తున్నట్టు వోక్స్సన్ యూనివర్సిటీ పేర్కొంది. 500 మందికి పైగా విద్యార్థులచే చేపట్టే ఈ అవగాహన సదస్సుకు సంగారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ హాజరుకానున్నట్టు యూనివర్సిటీ పేర్కొంది. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు మరియు ప్రతిజ్ఞ అతిథులకు సన్మాన కార్యక్రమం వంటి అంశాలు ఉంటాయని యూనివర్సిటీ పేర్కొంది.

## నాలుగు దశాబ్దాల.. ఆత్మీయ సమ్మేళనం

### నిజాంపేటలో కలిసిన పూర్వ విద్యార్థులు.



**రామాయంపేట,(నిజాంపేట) ఏప్రిల్ 15(సిరి న్యూస్):**

దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత తమ స్నేహితులు, చదువు చెప్పిన గురువులను చూసి పూర్వ విద్యార్థులు మురిసిపోయారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ సందడిగా గడిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో 1985–86వ సంవత్సరానికి సంబంధించిన 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు నిజాంపేట శ్రీ రేణుక మాత ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనంలో కార్యక్రమాన్ని నిర్వహించి తమ విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో సత్కరించి వారి ఆశీర్వాదాలను పొందారు. ఈ కార్యక్రమంలో గురువులు జనార్ధన్, మల్లయ్య, బాలయ్య, తిరుమల రావు, పూర్వ విద్యార్థులు కట్ట ప్రభాకర్, మావురం ప్రభాకర్, పోలు బాలయ్య, మంజీరా సుధాకర్, బ్రహ్మచారి, నాగాగౌడ్, నాగయ్య, కౌసల్య, పద్మ, వెంకటలక్ష్మి, ప్రేమకల, రామచంద్రం తదితరులు ఉన్నారు.

## వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన గ్రామస్తులు



**మునిపల్లి ఏప్రిల్ 15 (సిరి న్యూస్)**

మునిపల్లి మండలం కంకోల్ గ్రామ సర్పంచ్ మమత నాగేష్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి ఆనందంగా వేడుకలు జరిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్సర్, మాజీ జెడ్పీటీసీ శ్రీశైలం స్వామి, గ్రామ అధ్యక్షుడు రమేష్, యూత్ అధ్యక్షుడు భర్తపల్లి పెద్దరాజు, వీరన్న పటేల్, కలపల్లి నాగిశెట్టి, గ్రామస్తులు, యువకులు పాల్గొని సర్పంచ్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా అదనపు కలెక్టర్ గా రాములు బాధ్యతల స్వీకరణ



**మంచిర్యాల (సిరి న్యూస్)** : మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా వి.రాములు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నస్పూర్లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ జిల్లాలో రెవెన్యూ పరిపాలనను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పారదర్శకంగా విధులు నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# 4 వ దశ రోడ్డు భద్రత

**తూప్రాన్ ఏప్రిల్ 15 సిరి న్యూస్**



తూప్రాన్ మున్సిపల్ పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద బుధవారం రోజు ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో 4 వ దశ అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథగా మల్టీజోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి హాజరు కాగా గీతా స్కూల్ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు ప్రజలు అధికారులు పాల్గొని మానవహారం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని గాయపడిన వారు కూడా జీవితాంతం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగించాలని వాహనాలకు ఇన్సూరెన్స్ అవసరమైన పత్రాలు సరిగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తూప్రాన్ ఆర్ డి ఓ జయ చంద్రారెడ్డి డి.ఎస్.పి నరేందర్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ కొక్కొండ సమత కాశిరెడ్డి తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి సి ఐ రంగా కృష్ణ ఎస్ఐ గంగరాజు పోలీస్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు








# రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీష్, నేతలకు సత్కారం

- **జిల్లా టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో కార్యక్రమం**
- **పీఆర్సీ, సీపీఎస్, డీఏపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్**
- **17న నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం**

**ఏప్రిల్ 15, సంగారెడ్డి (సిరి న్యూస్)**



సంగారెడ్డి జిల్లా టీఎన్జీవోస్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన రాష్ట్ర టీఎన్జీవోస్ నాయకులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీష్, జనరల్ సెక్రెటరీ ముజీబ్, అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్, కోశాధికారి ఉమాదేవి గార్లను జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ అలీ, కార్యదర్శి వేల్పూరు రవి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీష్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. పీఆర్సీ, సీపీఎస్, డీఏ వంటి కీలక అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు ఆలస్యమవుతున్నాయని పేర్కొంటూ, వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఉద్యోగులు సహనంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. అలాగే ఈనెల 17న టీజీఈ జేఏసీ పిలుపు మేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి సామూహిక నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. జనరల్ సెక్రెటరీ ముజీబ్ మాట్లాడుతూ ఉద్యోగులకు అందాల్సిన హక్కులు, ప్రయోజనాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్, కోశాధికారి ఉమాదేవి ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ అలీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర మహిళా నాయకురాలు నిర్మల రాజకుమారికి కూడా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షుడు కసిని శ్రీకాంత్ వెంకట్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, హెచ్‌డబ్ల్యుఓ సంఘం అధ్యక్షుడు భాస్కర్, పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడు బలరాం తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఉద్యోగులు, సంఘ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై నాయకులను అభినందించారు.





# ప్రజల దాహార్తి తీర్చడం అభినందనీయం



**జైనూర్ (సిరి న్యూస్):** వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎస్సై రవి అన్నారు. మండలంలోని బస్టాండ్ వద్ద జామియాతే ఉల్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జామియాతే ఉల్మా జనరల్ సెక్రటరీ, జాయింట్ మౌలానా మెహ్రాజొద్దీన్, హాఫిజ్ సయ్యద్ మునీర్ లతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో తీవ్ర ఉష్ణోగ్రతలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు చల్లని తాగునీరు దాహార్తిని తీరుస్తుందని పేర్కొన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు మరింతగా చేపట్టాలని సూచించారు. వేసవి తీవ్రత దృష్ట్యా దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్పా ఇండ్ల నుంచి బయటకు వెళ్లవద్దని సూచించారు. ఎండ నుంచి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మరో వారం రోజులు వేడి తీవ్రత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్ రైజర్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ జమీల్, మాజీ ఎంపీపీ అబ్దుల్ రషీద్, యువజన నాయకుడు అజ్జు లాలా, అబ్దుల్ రహీం, వార్డు సభ్యులు షఫీక్ అన్సారీ, షేక్ ఆరీఫ్, జామియాతే ఉల్మా సభ్యులు, యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య పరిష్కారానికి చర్యలు



**గుడిహత్నూర్ (సిరి న్యూస్):** వేసవి కాలంలో తలెత్తే నీటి కష్టాలను నివారించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని ఆ గ్రామ సర్పంచ్ ఆడే శీల తెలిపారు. గ్రామంలో వాడుకలో లేని బోరు బావులు, చేతి పంపులను మరమ్మత్తులు చేయించి గ్రామస్తులకు తాగునీటి సరఫరా సక్రమంగా అందేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆడే క్రాంతి మాట్లాడుతూ గ్రామంలోని నీటి సమస్యలు ఉన్న కాలనీలను గుర్తించి సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది శ్రీపతివార్ విజయ్, నారాయణ, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్కు బోరంచు సన్మానం




**ఆదిలాబాద్ (సిరి న్యూస్):** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం 'అరైవ్.. అలైవ్'పేరుతో 99 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం ఆదిలాబాద్ పర్యటనకు వచ్చిన మంత్రికి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలోని చావర స్కూల్లో నిర్వహించిన రోడ్ సేఫ్టీ ర్యాలీలో మంత్రి పాల్గొని వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. అనంతరం డీసీసీ కార్యాలయంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి మంత్రిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## గజదొంగ టేకం తుకారపై పీడీ యాక్ట్ నమోదు



**ఆదిలాబాద్ (సిరి న్యూస్):** గత పదేళ్లుగా ఐదు జిల్లాల పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న గజదొంగ టేకం తుకారపై ఉట్నూర్ పోలీసులు పీడీ యాక్ట్ నమోదు చేశారు. నిందితుడిపై ఇప్పటివరకు మొత్తం 44 కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గతంలో జైలు శిక్ష అనుభవించినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిఫార్సు మేరకు జిల్లా కలెక్టర్ పీడీ యాక్ట్ అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉట్నూర్ సీఐ మడవి ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడిని పీడీ యాక్ట్ కింద బుధవారం చర్లపల్లి జైలుకు తరలించారు. నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, చట్టాన్ని అతిక్రమించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

## చెన్నూర్ నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద



**మంచిర్యాల (సిరి న్యూస్):** చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, మందమర్రి, క్యాతనపల్లి, చెన్నూర్ మున్సిపాలిటీల కమిషనర్లు రాజలింగు, మారుతి ప్రసాద్, మురళీకృష్ణ, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణలతో కలిసి అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. మున్సి పల్ పరిధిలో అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థను పూర్తిస్థా యిలో అభివృద్ధి చేసి పట్టణాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. వేసవి కాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రతిరోజూ తాగునీటి సరఫరా జరిగేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం మందమర్రి మండల కేంద్రంలోని నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ దేవానంద్లతో కలిసి సందర్శించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. టాంకామ్ ద్వారా విదేశాల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని, ముఖ్యంగా జర్మనీలో ప్రతి సంవత్సరం లక్షలాది ఉద్యోగావకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన అధునాతన సాంకేతిక కేంద్రాల (ఏటీసీ) ద్వారా వేలాది యువతకు వివిధ కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. ప్రైవేట్ ఏజెన్సీల మోసాలకు గురికాకుండా టాంకామ్ ద్వారా అందిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మందమర్రిలోని ఏటీసీ సెంటర్ను సందర్శించి అక్కడి శిక్షణ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడ్డవారికే పార్టీ పదవులు కట్టబెట్టాలి



**ఆదిలాబాద్ (సిరి న్యూస్):** పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకే పార్టీ పదవులు కట్టబెట్టాలని బోథ్ మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదిలాబాద్లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకే పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టుల నియామకాల్లో స్థానిక నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక పరిస్థితులు బాగా తెలిసిన నాయకులు, కష్టపడే కార్యకర్తల సూచనలతో నిర్ణయాలు తీసుకుంటే పార్టీ మరింత బలపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో, ముఖ్యంగా సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అలాగే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు. పార్టీ కోసం ఐక్యతతో, క్రమశిక్షణతో పనిచేయాలని, వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యమనే భావనతో ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, మాజీ బ్లాక్ ప్రెసిడెంట్ మెరుగు నరసింహ దాస్, మాజీ ఎంపీటీసీ మహేందర్, మాజీ ఎంపీటీసీ, ప్యాక్స్ డైరెక్టర్ చట్ల ఉమేష్, డీసీసీ జనరల్ సెక్రటరీ ఆత్రం సుశీల, సెక్రటరీ వినయ్ రెడ్డి, కుచ్లాపూర్ సర్పంచ్ నారాయణ, పద్మశాలి సంఘం అధ్యక్షుడు మెరుగు భోజన్న, సాయన్న, ఆత్మ డైరెక్టర్ రహీం, మార్కెట్ డైరెక్టర్ అబ్రార్, సురేందర్, ఉప సర్పంచ్ రమేష్, పోతా రెడ్డి, దినేష్ రెడ్డి, షామిందర్ రెడ్డి, అలపాటి అచ్యుతానంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రోరేటా ప్రతిపాదనపై భిన్నాభిప్రాయాలు



**ఆదిలాబాద్ (సిరి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న ప్రోరేటా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని ఆదిలాబాద్ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకర్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా నియంత్రణలో ఆదర్శంగా నిలిచిన దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గాల పెంపులో అన్యాయం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రోరేటా ప్రాతిపదికన విభజన జరిగితే జనాభా ఎక్కువగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు లాభం చేకూరుతుందని, దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపోతుందని అన్నారు. ఈ విధానం ద్వారా ఎస్సీ, ఎస్టీ, మహిళా రిజర్వేషన్ సీట్ల సంఖ్య కూడా తగ్గి ఆయా వర్గాలకు రాజకీయంగా అన్యాయం జరుగుతుందని తెలిపారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతను తగ్గించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించిన జీఎస్డీపీ ఆధారిత 'హైబ్రీడ్ మోడల్'ద్వారా నియోజకవర్గాలను పెంచాలనే ప్రతిపాదనకు తాను మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ప్రజల్లో అవగాహన కల్పిస్తూ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

**బజార్ హత్నూర్ (సిరి న్యూస్):** బజార్ హత్నూర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, గ్రామ మున్నూరుకాపు సంఘం సలహా సభ్యుడు చాట్ల విలాస్, బాలన్పూర్ గ్రామానికి చెందిన ఆదివాసీ నాయకుడు తులసీరాం కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్లో చేరిన నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కోట్లాది ప్రజలతో కలిసి తాము కూడా పోరాటం చేశామని తెలిపారు. అయితే తాము పనిచేసిన పార్టీలో తగిన గుర్తింపు, గౌరవం లభించకపోవడంతో నిరాశకు గురయ్యామని అన్నారు. చులకనగా చూసే పరిస్థితులు ఎదురవ్వడంతో ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు తమను ఆకర్షించాయని తెలిపారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జల్కె పాండురంగ్, మాజీ నెట్ క్యాప్ డైరెక్టర్ చిలుకూరి భూమన్న, నాయకులు విజేందర్, అరే పాండు, రవి, సందీప్, బద్దం పోతారెడ్డి, ఎండి సద్దాం తదితరులు పాల్గొన్నారు.



## అటవీ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**తిర్యాణి (సిరి న్యూస్):** మండలంలోని మంగి గ్రామ పంచాయతీలో అటవీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ పల్లవి నేతృత్వంలోని వైద్య బృందం గిరిజనులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేసింది. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారి స రోజ రాణి మాట్లాడుతూ గిరిజనులకు ఏ అవసరం వచ్చినా అటవీ శాఖ అండగా ఉంటుందని తెలిపారు. అదే సమయంలో అడవిని, అటవీ సంపదను కాపాడటం ప్రతిఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఆర్ఓ షావాజ్, బీట్ అధికారులు రవి, కృష్ణ చైతన్య, మధుకర్, చంద్రకళ, రజిత, శివాని, శ్రీలత, మంగి సర్పంచ్ రైసిదాం వినోద్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకుల్లో ఉచిత సేవల గురించి తెలుసా..?

పెట్రోల్ బంక్.. ఇదంటే తెలియని వారే ఉండరు. మనలో చాలామంది తరచూ వాహనాల్లో పెట్రోల్, డీజిల్ కొట్టించుకునేందుకు పెట్రోల్ బంకులకు వెళ్తుంటాం. అయితే, పెట్రోల్ బంకుల్లో కేవలం పెట్రోల్, డీజిల్ మాత్రమే కాదు.. వినియోగదారులకు చాలా సేవలు అందుబాటులో ఉంటాయి. కానీ వాటి గురించి అవగాహన లేకపోవటంతో యాజమాన్యాలు కూడా నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నాయి. బంకుల్లో పెట్రోల్, డీజిల్ కొట్టించినా, లేకపోయినా ఈ సౌకర్యాలు వినియోగించుకోవచ్చు. మరీ ఆ సౌకర్యాలేంటో..? తెలుసుకుందాం.



**వాష్ రూమ్స్**
పెట్రోల్ బంకుల్లో ప్రజలకు వాష్‌రూమ్ సౌకర్యాలు ఉచితంగా లభిస్తాయి. ఎవరైనా ఈ వాష్‌రూమ్‌ని ఉపయోగించవచ్చు. దీని కోసం ఎవరైనా డబ్బులు అడిగితే షిఫ్ట్ మేనేజర్‌కి నివేదించవచ్చు.

**వాహనాలకు ఉచిత గాలి**
కారు లేదా బైక్ టైర్లలో పెట్రోల్ బంకులో ఉచితంగా గాలి నింపుకోవచ్చు. ఇందుకోసం పెట్రోల్ బంకులో ఎలక్ట్రానిక్ ఇన్‌ఫ్లేటర్‌ను ఏర్పాటు చేశారు. ఇందుకోసం ఒక ఉద్యోగిని నియమిస్తారు. కానీ మీరు నైట్రోజన్ గాలితో నింపాలనుకుంటే, మీరు దాని కోసం కొంత డబ్బు చెల్లించాలి. అయితే కొన్ని బంకుల్లో ఈ సదుపాయం కూడా ఉచితం.

**ఫోన్ సౌకర్యం**
అత్యవసర పరిస్థితుల్లో పెట్రోల్ స్టేషన్ నుండి ఉచిత కాల్ చేయవచ్చు. బంక్ యజమాని ఈ సౌకర్యం కల్పించాలి.

**నాణ్యత ప్రమాణాల తనిఖీ**
బంకులోని పెట్రోల్, డీజిల్ నాణ్యతపై అనుమానం కలిగితే అక్కడే చెక్ చేసుకోవచ్చు. ఇందుకు కావాల్సిన పరికరాలు, ఫిల్టర్ కాగితాలు కూడా బంకు సిబ్బందే ఇవ్వాలి. దీనితో పాటు పెట్రోల్, డీజిల్ తక్కువ పరిమాణంలో




**తాగునీరు**
దూర ప్రాంతాలకు వెళ్లినప్పుడు చాలా ప్రాంతాల్లో నీటి సౌకర్యం లభించదు. పెట్రోల్ బంకుల్లో తాగునీరు ఉచితంగా లభిస్తుంది. దీని కోసం వాటర్ కూలర్‌ను ఏర్పాటు చేస్తారు. ఈ నీటిని ఉచితంగా తాగవచ్చు.




**ఫిర్యాదు బాక్స్**
పెట్రోల్ బంకుకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయవచ్చు. అందుకోసం ఫిర్యాదు బాక్స్ అందుబాటులో ఉంచాలి. వినియోగదారులు ఫిర్యాదు, సలహాలు, సూచనలు రాసి ఆ పెట్టెలో వేయొచ్చు. పెట్రోల్ పంప్ ఓనర్లు ఈ సేవలను ఉచితంగా అందించడం తప్పనిసరి. కాబట్టి ఎప్పుడైనా పెట్రోల్ పంప్‌కు వెళ్లినప్పుడు ఈ సౌకర్యాలను ఫ్రీగా ఉపయోగించుకోండి

**ప్రథమ చికిత్స కిట్**
వాహనంలో ఇంధనం నింపుతున్నప్పుడు వాహనంలో మంటలు చెలరేగితే, బంక్‌లోని అగ్నిమాపక యంత్రాన్ని ఉపయోగించవచ్చు. ఈ వస్తువు కోసం ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రతి పెట్రోల్ బంక్‌లో ప్రథమ చికిత్స కిట్ సౌకర్యం ఉంటుంది. ఈ సదుపాయాన్ని ఎప్పుడైనా పొందవచ్చు. ఇందులో అవసరమైన మందులు, బ్యాండేజీలు ఉంటాయి. కానీ దానిని ఉపయోగించే ముందు, దాని గడువు తేదీ దాటిపోలేదని తనిఖీ చేయడం



# చికెన్ పాక్స్ లక్షణాలు చికిత్స ఇదే..

వేసవి కాలం మొదలైదంటే చాలా రకాల అనారోగ్య సమస్యలు చుట్టు ముడతాయి. వాటిల్లో ఒకటి చికెన్ పాక్స్. దీన్నే అమ్మవారు అని కూడా పిలుస్తారు. ఒళ్లంతా ఎర్రని దద్దుర్లు వచ్చి నీరసంగా ఉంటుంది. ఈ చికెన్ పాక్స్ అనేది వరిసెల్లా జోస్టర్ వైరస్ ద్వారా వ్యాపిస్తుందని వైద్య నిపుణులు తెలిపారు. ఈ వైరస్ అనేది వేడి వాతావరణంలోనే ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. చికెన్ పాక్స్ అనేది అంటు వ్యాధి. ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి ఈజీగా సోకుతుంది. గాలి ద్వారా ఎక్కువగా ఎటాక్ చేస్తుంది. కాబట్టి ఈ వైరస్ సోకిన వ్యక్తుల్ని సపరేటుగా ఉంచాలి.

**చికెన్ పాక్స్ లక్షణాలు**
చికెన్‌పాక్స్ ప్రాణాంతక వ్యాధి కాదు. అయినప్పటికీ ఇది సంక్లిష్టతలను కలిగిస్తుంది. చికెన్‌పాక్స్ అనేది పిల్లలలో అత్యంత సాధారణ సంక్రమణం. అయితే ఇదిపెద్దలలో చాలా ఇబ్బందులను కలిగిస్తోంది. తీవ్రమైన సందర్భాల్లో, బొబ్బలు నోరు, ముక్కు, కళ్ళు, జననేంద్రియాలకు విస్తరించవచ్చు. ఈ వైరస్ సోకితే ఒళ్లంతా నొప్పులగా ఉంటాయి. ఒక్కొక్కరికి జ్వరం, తలనొప్పి, వాంతింగ్ కూడా వస్తాయి. ఆకలి కూడా ఎక్కువగా అనిపిస్తుంది.

**ఇలా చేయకూడదు**
చికెన్‌పాక్స్‌తో బాధపడుతున్నప్పుడు, పొక్కులను తాకడం, గిల్లడం లేదా గోకడం వంటివి చేయకూడదు. దానివల్ల శరీరంలోని ఇతర భాగాలకు కూడా వ్యాప్తి చెందే అవకాశం ఉంది. యాంటీవైరల్ మందులు, లోషన్లు చికెన్‌పాక్స్ నుండి కోలుకోవడానికి సహాయపడవచ్చు. డాక్టర్ రోగి పరిస్థితి, లక్షణాలు, వయస్సు, ఇన్ఫెక్షన్ పరిధి, చికిత్స సమయాన్ని బట్టి యాంటీ వైరల్ మందులను సూచించవచ్చు.

**చికెన్ పాక్స్‌కు చికిత్స**
గ్రామాల్లో ఇప్పటికీ కొన్ని మూఢ నమ్మకాలు పోలేదు. చికెన్ పాక్స్‌ని అమ్మవారిగా భావిస్తారు. దీంతో వైద్య చికిత్స అందించరు. చికెన్ పాక్స్ వచ్చిన వ్యక్తిని సపరేటు గదిలో ఉంచాలి. శుభ్రమైన గాలి, వెలుతురు తగిలే విధంగా చూడాలి. పౌష్టికమైన ఆహారం అందించాలి. తుమ్ము, దగ్గు వచ్చినప్పుడు నోరు, ముక్కు మూసుకోవాలి. ఇది గాలి ద్వారా ఇతరులకు సోకుతుంది కాబట్టి జాగ్రత్తలు తీసుకోవాలి. స్వీయ చికిత్సలు తీసుకోవడం మానేసి వైద్యుల సలహాలు పాటించాలి.

**చికెన్ పాక్స్ డైట్**
రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి ,వేగంగా కోలుకోవడాన్ని ప్రోత్సహించడానికి పోషకమైన ఆహారం కీలకం. సరైన ఆహారాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, మంటను తగ్గించడానికి వైద్యం కోసం అవసరమైన పోషకాలను అందించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా ఏమి తిందామన్న మింగడంలో ఇబ్బందిని కలిగిస్తుంది. తద్వారా పోషకాహారం మాత్రమే కాకుండా సులభంగా తినగలిగే ఆహారాన్ని ఎంచుకోవడం అవసరం.

**హైడ్రేషన్ కీలకం**
చికెన్‌పాక్స్‌ను నిర్వహించడంలో అత్యంత కీలకమైన అంశాలలో ఒకటి హైడ్రేటెడ్‌గా ఉండటం. జ్వరం, చెమటలు నిర్జలీకరణానికి దారితీయవచ్చు. ఇది లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తుంది. రికవరీని నెమ్మదిస్తుంది. నీరు, హెర్బల్ టీలు, క్లియర్ బ్రోత్‌లు వంటి ద్రవాలను పుష్కలంగా తాగడం వల్ల శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడానికి టాక్సిన్‌స్‌ను బయటకు పంపడానికి సహాయపడుతుంది. క్రమం తప్పకుండా నీరు త్రాగాలి. కొబ్బరి నీరు వంటి ఎలక్ట్రోలైట్ అధికంగా ఉండే పానీయాలను ఎంచుకోవాలి. చక్కెర పానీయాలు , కెఫిన్‌లను నివారించండి. ఎందుకంటే అవి నిర్జలీకరణానికి దారితీస్తాయి. వైరస్‌ను బయటకు పంపడానికి వదులుగా ఉన్న బట్టలు ధరించాలి, చల్లని నీటితో స్నానం చేయాలి





The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY editor BADHE JAYASHREE.

www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

గురువారం
16-04-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 116

MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 4

## ట్రాఫిక్ నియమాలు పాటించండి

- సురక్షితంగా ప్రయాణించండి
- సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్
- నందిగామలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

2






# హెచ్ఎండీఏ భూములపై కబ్జాల పర్వం!

### తెల్లాపూర్‌లో ఏ బ్లాక్‌లో అక్రమాలు




వివరాలు 3 లో

- అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం
- సర్వే నివేదిక ఎక్కడ?
- ఫెన్సింగ్‌కు వచ్చిన అధికారులు ఎందుకు వెనక్కి?

సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ ఏ బ్లాక్‌లో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములపై అక్రమ కబ్జాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నలు సంధిస్తున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం హెచ్ఎండీఏ అధికారులు ఇప్పటికే రెండు సార్లు సర్వే నిర్వహించినప్పటికీ, ఆ సర్వే నివేదిక ఇప్పటివరకు బయటకు రాకపోవడం అనుమానాలకు తావిస్తోంది. సర్వే అనంతరం వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ, ఆ ప్రక్రియ మధ్యలోనే ఆగిపోవడంతో రియల్టర్లు ప్రభుత్వ భూముల్లోకి చొరబడి బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇంకా ఆశ్చర్యకరంగా ఫెన్సింగ్ పనుల కోసం అధికారులు ఒక దశలో స్థలానికి వచ్చినప్పటికీ అకస్మాత్తుగా వెనక్కి తగ్గడం చర్చనీయాంశంగా మారింది.

- రామచంద్రపురం, (సిరి న్యూస్)



# రోడ్డు భద్రత అందరి బాధ్యత!

- మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి
- తూప్రాన్ లో అరైవ్ అలైవ్ కార్యక్రమం
- పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

4

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మల్టీజోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. బుధవారం తూప్రాన్ పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో 4వ దశ అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథగా మల్టీజోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి హాజరు కాగా గీతా స్కూల్ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు ప్రజలు, అధికారులు పాల్గొని మానవహారం ఏర్పాటు చేశారు.

తూప్రాన్, ఏప్రిల్ 15 (సిరిన్యూస్)

## హెల్మెట్.. ప్రాణానికి రక్ష

- రాంపూర్ పాఠశాలలో హెల్మెట్ ప్రాముఖ్యతపై లేకరచన
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం

2



## దళారులను నమ్మి మోసపోవద్దు

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర
- నార్లాపూర్ లో కొనుగోలు కేంద్రం ప్రారంభం

2






# ట్రాఫిక్ నియమాలు పాటించండి

- సురక్షితంగా ప్రయాణించండి
- సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్
- నందిగామలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

**రామచంద్రపురం, ఏప్రిల్ 15 (సిరి న్యూస్):** ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం మూడవ రోజు నందిగామ గ్రామంలోని ఎస్.ఎన్. ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించి పరిమిత వేగంతో ప్రయాణించాలని తెలిపారు. అతివేగం క్షణిక ఆనందాన్ని ఇచ్చినప్పటికీ ప్రాణనష్టానికి దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గమ్యస్థానాన్ని చేరుకోవడం ఎంత ముఖ్యమో, సురక్షితంగా చేరుకోవడం అంతకంటే ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. యువతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, హెల్మెట్ ధరించకుండా ప్రయాణించడం ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోందన్నారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగాన్ని పూర్తిగా నివారించా లని సూచించారు. ఈ సందర్భంగా యువతకు ఐఎస్ఐ గుర్తింపు పొందిన హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు డీఎస్పీ ప్రభాకర్, భానూర్ ఇన్స్పెక్టర్ విజయకృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, డ్వాక్రా సంఘాల మహిళలు, పరిశ్రమల ఉద్యోగులు, ఆటో డ్రైవర్లు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# హెల్మెట్.. ప్రాణానికి రక్ష


- రాంపూర్ పాఠశాలలో హెల్మెట్ ప్రాముఖ్యతపై లేకరచన
- -ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం

**రామాయంపేట (నిజాంపేట) ఏప్రిల్ 15 (సిరి న్యూస్):** ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ భారం కాదు.తమ ప్రాణాలకు రక్షణ కవచంగా నిలుస్తుందని ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు ఈశ్వరయ్య తెలిపారు. మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో బుధవారం రోజున ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను తెలిపేలా పాఠశాల విద్యార్థులకు లేకరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పోలీసుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారుల ప్రాణ రక్షణలో హెల్మెట్ పాత్ర అత్యంత కీలకమని రోడ్డు ప్రమాదాల్లో సంభవించే మరణాలను, తీవ్రమైన గాయాలను నివారించడంలో హెల్మెట్ రక్షణ కవచంగా పనిచేస్తుందన్నారు. అలాగే ఈ రోడ్డు నిబంధన మాత్రమే కాకుండా కుటుంబ భవిష్యత్తు కోసం తీసుకోవాల్సిన సామాజిక బాధ్యతని తెలిపారు. ముఖ్యంగా వాహనదారుడితో పాటు వెనకాల కూర్చున్న వ్యక్తులు కూడా హెల్మెట్‌ను ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. అలాగే ప్రతి విద్యార్థి హెల్మెట్ వాడకంపై తమ ఇంటి కుటుంబ సభ్యులకు వివరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల బృందం అర్జున్, నరేష్ కుమారస్వామి హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్, కానిస్టేబుల్ నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర
- నార్లాపూర్ లో కొనుగోలు కేంద్రం ప్రారంభం

**రామాయంపేట, (నిజాంపేట) ఏప్రిల్ 15 (సిరి న్యూస్):** రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి ప్రకటించిన మద్దతు ధర పొందాలని ఏపిఎం అశోక్ పేర్కొన్నారు. నిజాంపేట మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ధాన్యం విక్రయాల్లో రైతులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని, పండించిన ప్రతి ధాన్యం గింజకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి ఒక్కరు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు బత్తుల స్వప్న, మాజీ సర్పంచు అమర్ సేనారెడ్డి, కార్యదర్శి స్రవంతి, ఏఈఓ మౌనిక,సీసీలు రవీందర్,వెంకటరాజం, విఓఏ రజిత,గ్రామక్య సంఘం సభ్యులు ఉన్నారు.






# హెచ్ఎండీఏ భూములపై కబ్జాల పర్వం!

## తెల్లాపూర్‌లో ఏ బ్లాక్‌లో అక్రమాలు

- అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం
- సర్వే నివేదిక ఎక్కడ?
- ఫెన్సింగ్‌కు వచ్చిన అధికారులు ఎందుకు వెనక్కి?

రామచంద్రపురం, ఏప్రిల్ 15 (సిరి న్యూస్): సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ ఏ బ్లాక్‌లో హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములపై అక్రమ కబ్జాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నలు సంధిస్తున్నారు. స్థానికుల సమాచారం ప్రకారం హెచ్ఎండీఏ అధికారులు ఇప్పటికే రెండు సార్లు సర్వే నిర్వహించినప్పటికీ, ఆ సర్వే నివేదిక ఇప్పటివరకు బయటకు రాకపోవడం అనుమానాలకు తావిస్తోంది. సర్వే అనంతరం వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ, ఆ ప్రక్రియ మధ్యలోనే ఆగిపోవడంతో రియల్టర్లు ప్రభుత్వ భూముల్లోకి చొరబడి బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇంకా ఆశ్చర్యకరంగా ఫెన్సింగ్ పనుల కోసం అధికారులు ఒక దశలో స్థలానికి వచ్చినప్పటికీ అకస్మాత్తుగా వెనక్కి తగ్గడం చర్చనీయాంశంగా మారింది.

## రెండేళ్ళుగా ఫిర్యాదులు..

గత రెండేళ్లుగా పలుమార్లు ఫిర్యాదులు అందినప్పటికీ హెచ్ఎండీఏ, మున్సిపల్, రెవెన్యూ శాఖలు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. అదేవిధంగా గతంలో రెవెన్యూ మంత్రి ఇచ్చిన ఆదేశాలను కూడా అధికారులు పట్టించుకోలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

హెచ్ఎండీఏ భూములకు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ మాయం అయినప్పటికీ, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం అనుమానాలకు తావిస్తోంది. హెచ్ఎండీఏ మ్యాప్‌లు, రెవెన్యూ మ్యాప్‌ల మధ్య పొంతన లేకపోవడం సమస్యను మరింత క్లిష్టతరం చేస్తోందని, వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.







సిరి

ఏ-బ్లాక్ హెచ్ఎండీఏ భూముల సర్వేపై అనుమానాలు?


సిరి

తెల్లాపూర్ ఏ-బ్లాక్‌లో...

హెచ్ఎండీఏ భూముల కబ్జాలపై కలకలం!





# రోడ్డు భద్రత అందరి బాధ్యత!

**మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి ★ తూప్రాన్ లో అరైవ్ అలైవ్ కార్యక్రమం ★ పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ**

**తూప్రాన్, ఏప్రిల్ 15 (సిరిన్యూస్):**
రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మల్టీజోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. బుధవారం తూప్రాన్ పట్టణంలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో 4వ దశ అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథగా మల్టీజోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి హాజరు కాగా గీతా స్కూల్ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు ప్రజలు, అధికారులు పాల్గొని మానవహారం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపో పోయారని, గాయపడిన క్షతగాత్రులు జీవితాంతం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగించాలని, వాహనాలకు ఇన్సూరెన్స్ అవసరమైన పత్రాలు సరిగా ఉండాలని, రోడ్డు భద్రత పాటించాలని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, తూప్రాన్ ఆర్డీఓ జయ చంద్రారెడ్డి, డి.ఎస్.పి నరేందర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ కొక్కొండ సమత కాశిరెడ్డి, తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ రంగా కృష్ణ, ఎస్ఐ గంగరాజు, పోలీస్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



